@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
బుధవారం 14 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-
SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

### రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ ఛైర్మన్లకు

# రిజర్వేషన్లు ఖరారు

- పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ ఉత్తర్వులు జారీ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు మహిళలకు గణనీయమైన ప్రాధాన్యత
- త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలకు మార్గం సుగమం
- రాజకీయ పార్టీలలో మొదలైన జడ్పీ పీఠాల సమీకరణాలు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల రాజకీయాలు కీలక దశకు చేరుకున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 28 జిల్లా పరిషత్ (జడ్పీ) ఛైర్మన్ పదవులకు ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ మంగళవారం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. ఈ నిర్ణయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా పరిషత్‌లది అత్యంత కీలకమైన పాత్ర. ఈ నేపథ్యంలో జడ్పీ ఛైర్మన్ పదవుల రిజర్వేషన్ల ఖరారుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. జనాభా ప్రాతిపదికన, రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు మహిళలకు రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా సామాజిక న్యాయం పాటించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మొత్తం 28 స్థానాల్లో సామాజిక వర్గాల వారీగా చూస్తే, షెడ్యూల్డ్ కులాలకు (ఎస్సీ) 5 స్థానాలు, షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) 3, వెనుకబడిన తరగతులకు (బీసీ) 6 స్థానాలు దక్కాయి. - మిగతా3లో



## దేశ ప్రజలంతా మోదీ, ఎన్డీఏ వైపే

- వరుసగా నాలుగోసారి కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయం
- రాష్ట్రాలు, ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుస ఓటములు తప్పట్లేదని అమిత్ షా
- గుజరాత్, బంగాల్, తమిళనాడు, యూపీలో కాంగ్రెస్ దారుణ పరాజయం పొందింది
- ఈ ఓటములకు ఎన్నికల సంఘాన్ని నిందించవద్దు

### చెన్నైకి తాగునీరు

# ఇవ్వండి

- ఉండవల్లిలో ఏపీ, తమిళనాడు ముఖ్యమంత్రుల సమావేశం
- చెన్నై తాగునీటి అవసరాల కోసం అదనపు జలాలు కోరిన సీఎం విజయ్
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై చర్చించిన చంద్రబాబు
- నీటి లభ్యతను బట్టి సాయం చేస్తామని చంద్రబాబు హామీ
- ఇప్పటికే చెన్నైకి 4.08 టీఎంసీలు విడుదల చేశామని వెల్లడి
- ప్రధాని మోదీ నాయకత్వంలోనే ఐదు నదుల అనుసంధానం సాధ్యమని వెల్లడి



**అమరావతి**

లతమ రాష్ట్ర రాజధాని చెన్నై నగరం ఎదుర్కొంటున్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తెలుగు గంగ ద్వారా అదనపు జలాలను విడుదల చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన, మంగళవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల అంశంపైనే చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి - మిగతా3లో

## శబరిమలలో ఫొటోగ్రఫీ, డ్రోన్లపై బ్యాన్

- రోడ్ల పక్కన వంటపైనా నిషేధం
- శబరిమల మండల-మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్లపై నిషేధంతో పాటు మాంసాహారం, హోటళ్లపైనా ఆంక్షలు విధించింది.
- సన్నిధానంలోని నలంబలం లోపల భక్తులు విచ్చలవిడిగా కెమెరాలు, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల దర్శనానికి తీవ్ర ఆటంకం



### 2.2 కిలోమీటర్ల నాలుగు లేన్ల

# రహదారి

- 'వాయుపుత్ర మార్గ్'ను ప్రారంభించిన పవన్‌కల్యాణ్
- బైపాస్ రోడ్డును వర్చువల్‌గా ప్రారంభించిన పవన్‌కల్యాణ్
- "రోడ్డుకు సంబంధించిన విషయం మా దృష్టికి రాగానే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.8.91 కోట్ల వ్యయంతో రోడ్డు పనులను చేపట్టాం.



**అమరావతి**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లాలో రూ. 8.91 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నిర్మించిన నాలుగు లైన్ల రహదారిని వర్చువల్ విధానంలో ప్రారంభించి, దానికి 'వాయుపుత్ర మార్గ్' అని నామకరణం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప - మిగతా3లో



## లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమే

- చైనా వాదనలకు భారత్ స్ట్రాంగ్ కౌంటర్
- లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమేనని భారత్ మరోసారి స్పష్టం చేసింది
- చైనా వైపు నుంచి ఎన్ని తిరస్కరణలు వచ్చినా ఆ వాస్తవాన్ని మార్చలేవని గట్టిగా సమాధానం ఇచ్చింది.
- "భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం
- చైనా- భారత్ సరిహద్దులోని పశ్చిమ భాగం చైనాకు చెందినది అనే వాస్తవాన్ని ఇది మార్చదు.

### నిరుద్యోగులకు

# గుడ్ న్యూస్




- డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీ సర్కారు
- ఆంధ్రప్రదేశ్‌లో 2,721 టీచర్ పోస్టులకు షార్ట్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల
- సాధారణ పాఠశాలల్లో 2,111, ప్రత్యేక విద్యలో 350 పోస్టుల భర్తీకి ప్రకటన
- మూడు వారాల్లో పూర్తిస్థాయి నోటిఫికేషన్ జారీ చేయనున్న విద్యాశాఖ
- డిసెంబర్ 2026లో ఉపాధ్యాయ నియామక పరీక్ష నిర్వహించే అవకాశం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. మొత్తం 2,721 టీచర్ పోస్టుల భర్తీ కోసం జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ) షార్ట్ నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలోని వేలాది మంది అభ్యర్థులలో కొత్త ఉత్సాహం నెలకొంది. 2026 అక్టోబర్ 13న విడుదలైన నోటిఫికేషన్ ద్వారా సాధారణ పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ (ూ+ు), స్కూల్ అసిస్టెంట్ (ూూ) కేటగిరీలలో 2,111 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటితో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో - మిగతా3లో



## దేశ ప్రజలంతా మాతో ఉన్నారు

- జ్ఞానేశ్ రాజీనామా చేసే వరకు నిరసనలు: రాహుల్
- రాహుల్ గాంధీ నివాసంలో 'ఇండి' కూటమి నేతలు, విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఏర్పాటు
- "మేమంతా ఇక్కడ ఏకతాటిపై, ఒక్కటిగా నిలబడి ఉన్నాం
- నేను సోమవారం చెప్పినట్లు సమాంతరంగా నిరసనలు ఏమీ లేవు

# శబరిమలలో ఫొటోగ్రఫీ, డ్రోన్లపై బ్యాన్




శబరిమల మండల–మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శబరిమల, పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంలో భాగంగా పలు కఠినమైన ఆంక్షలు విధిస్తూ పథనంతిట్ట జిల్లా కలెక్టర్ ఎ. నిజాముద్దీన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్లపై నిషేధంతో పాటు మాంసాహారం, హోటళ్లపైనా ఆంక్షలు విధించారు.

**ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై పూర్తి నిషేధం**

శబరిమల సన్నిధానం, పంబ, నిలక్కల్ ప్రాంతాల్లో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై జిల్లా కలెక్టర్ పూర్తి నిషేధం విధించారు. సన్నిధానంలోని నలంబలం లోపల భక్తులు విచ్చలవిడిగా కెమెరాలు, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల దర్శనానికి తీవ్ర ఆటంకం కలుగుతోందని, దీనివల్ల తోపులాటలు జరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది, భద్రతా అధికారిక అవసరాల కోసం చేపట్టే ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీకి ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపింది.

**డ్రోన్ల వినియోగంపై పూర్తి నిషేధం**

దీంతో పాటు యాత్రా సీజన్‌లో సన్నిధానం, పంబ, నీలక్కల్ సహా అటవీ ప్రాంతాల్లో అనధికారిక అవసరాల కోసం డ్రోన్ల వినియోగంపై పూర్తి నిషేధం విధించింది. జిల్లా పోలీస్ చీఫ్ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే అధికారిక అవసరాల కోసం డ్రోన్‌లను ఉపయోగించడానికి భద్రతా సంస్థలకు అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. సన్నిధానం, పంబ, నీలక్కల్ సహా చుట్టుపక్కల అటవీ ప్రాంతాలు అత్యంత సున్నితమైనవి. ఉత్సవ సమయంలో ఈ ప్రాంతాలకు భారీగా భక్తులు తరలివస్తుంటారు. ఇలాంటి ప్రాంతాల్లో అనుమతి లేకుండా డ్రోన్‌లను నడపడం భక్తుల భద్రతకు, గోప్యతకు తీవ్ర ముప్పు కలిగిస్తుంది. అంతేకాకుండా డ్రోన్‌లు భద్రతా వ్యవస్థకు తీవ్ర సవాలుగా మారడంతో పాటు అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయని అధికారులు తెలిపారు.

**యాత్రా మార్గంలో అనధికారికంగా రోడ్డు పక్కన వ్యాపారం చేయకూడదు**

ఇంకా నవంబర్ 11 నుంచి 2027 జనవరి 25 వరకు పంబ నుంచి సన్నిధానం వరకు ఉన్న యాత్రా మార్గంలో అనధికారికంగా రోడ్డు పక్కన వ్యాపారం చేయడాన్ని నిషేధించింది. వడసేరికర నుంచి అత్తతోడు వరకు ఉన్న మార్గాల పక్కన పశువులను కట్టేయడం, మేపడాన్ని కూడా కలెక్టర్ నిషేధించారు. అదనంగా యాత్రా సమయంలో లాహ– సన్నిధానం మధ్య నడిచే హోటళ్లలో ఒకేసారి నిల్వ చేయగల గ్యాస్ సిలిండర్ల గరిష్ట సంఖ్యను ఐదుకు పరిమితం చేశారు. ప్రజలు సంచరించే ప్రదేశాల్లో ప్రమాదకరమైన రీతిలో గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడాన్ని నిషేధించింది.

**మాంసాహారాన్ని నిల్వ చేయడం, వండటం, అమ్మడంపైనా ఆంక్షలు**

ముఖ్యంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి శబరిమలకు వెళ్లే రహదారుల పక్కన, నీలక్కల్ వద్ద, ఇతర పార్కింగ్ స్థలాల్లో నిలిపి ఉంచిన వాహనాల దగ్గర వంట చేయడాన్ని పూర్తిగా నిషేధించింది. ఈ సమయంలో లాహా నుంచి సన్నిధానం వరకు ఉన్న యాత్రా మార్గాల్లో ఉన్న హోటళ్లు మాంసాహారాన్ని నిల్వ చేయడం, వండటం, అమ్మడంపైనా ఆంక్షలు విధించారు.

**మండల యాత్రకు విస్తృత ఏర్పాట్లు**

మండల యాత్ర ప్రారంభానికి కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో జిల్లా యంత్రాంగం ఈ నిబంధనలను కఠినతరం చేసింది. భక్తులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తూనే, భద్రతా విషయాల్లో ఎటువంటి రాజీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు. శబరిమల, దాని పరిసర ప్రాంతాల్లో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతమైన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పర్యావరణ అనుకూల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, సురక్షితమైన యాత్రను సులభతరం చేయడమే జిల్లా యంత్రాంగం యొక్క అంతిమ లక్ష్యమని అధికారులు చెప్పారు.

# లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమే

లద్దాఖ్ విషయంపై చైనా చేస్తున్న వాదనలను భారత్ గట్టి బదులిచ్చింది. లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమేనని మరోసారి స్పష్టం చేసింది. చైనా వైపు నుంచి ఎన్ని తిరస్కరణలు వచ్చినా ఈ వాస్తవాన్ని మార్చలేవని గట్టిగా సమాధానం ఇచ్చింది. లద్దాఖ్?లోని 28 వ్యూహాత్మక ప్రాంతాల పేర్లను భారత్ అధికారికంగా ప్రామాణీకరించడంపై చైనా అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ దౌత్యపరమైన వివాదం చెలరేగింది. అయితే, చైనా చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తీవ్రస్థాయిలో స్పందించారు. “కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్‌కు సంబంధించి సర్వే ఆఫ్ ఇండియా అధికారిక మ్యాప్‌లలో చేర్చిన ఈ భౌగోళిక పేర్లను లద్దాఖ్ పరిపాలనా విభాగం, స్థానిక ప్రజలు, వాటాదారులతో సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపిన తర్వాతే ఖరారు చేశాం. ఈ ప్రదేశాలను అధికారిక మ్యాప్‌లలో స్పష్టంగా గుర్తించడం వల్ల ప్రజల్లో అవగాహన పెరుగుతుంది. అలాగే, ఆయా ప్రాంతాలను కచ్చితంగా గుర్తించడానికి వీలవుతుంది.”

**భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం: చైనా**

మరోవైపు, లద్దాఖ్?లోని ప్రదేశాలు, భౌగోళిక లక్షణాలకు ప్రామాణిక పేర్లను కేటాయించాలన్న భారత నిర్ణయాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకించింది. భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసిన లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాన్ని చైనా ఎన్నడూ గుర్తించలేదని పేర్కొంది. అలాగే, భారత్ ప్రచారం చేస్తున్న ప్రామాణిక పేర్లను సైతం గట్టిగా వ్యతిరేకించింది. ఈ మేరకు బీజింగ్‌లో చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మంగళవారం బీజింగ్‌లో మీడియాతో మాట్లాడారు. “భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం. చైనా– భారత్ సరిహద్దులోని పశ్చిమ భాగం చైనాకు చెందినది అనే వాస్తవాన్ని ఇది మార్చదు. ఈ నిర్ణయం వల్ల సరిహద్దు ప్రాంతాలపై మా వైఖరి మారదు”అని పేర్కొన్నారు.



**అసలేం జరిగింది**

లద్దాఖ్‌లోని కీలక ప్రాంతాలను భారత అధికారిక మ్యాప్‌లో గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 2న నిర్ణయం తీసుకుంది. ఆ జాబితాలో లద్దాఖ్‌లోని 28 కీలక ప్రాంతాలు, పర్వతాలు, లోయలు, మంచు కొండలు, పర్వత మార్గాలకు భారత్ పేర్లు ఖరారు చేసింది. కేంద్ర హోం శాఖ, లద్దాఖ్ పాలన యంత్రాంగం సంయుక్తంగా ఈ చర్యలు తీసుకున్నాయి. ఆ జాబితాలో గోగ్రా, హాట్ స్ప్రింగ్స్ వంటి కీలక ప్రాంతాలు ఉన్నాయి. తూర్పు లద్దాఖ్?లో భారత్, చైనా మధ్య 2020లో తీవ్ర ఉద్రిక్తతలు ఏర్పడిన నేపథ్యంలో అదే ఏడాది మే 5న పాంగాంగ్ సరస్సు ప్రాంతంలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగింది. అనంతరం ఇరుదేశాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగాయి. అయితే, పరిస్థితిని చక్కదిద్దేందుకు ఇరు దేశాలు చర్చలు జరిపాయి. 2022లో కొన్ని ప్రాంతాల్లో సైనిక బలగాలను వెనక్కి తీసుకునే ప్రక్రియ మొదలైంది. ఈ నేపథ్యంలో గోగ్రా, హాట్ స్ప్రింగ్స్ వంటి ప్రాంతాలకు ప్రాధాన్యం ఉంది. సరిహద్దులో ఎక్కడెక్కడ కీలక ప్రాంతాలు ఉన్నాయో స్పష్టంగా గుర్తించడం భారత సైనిక గస్తీకి, అధికారిక రికార్డుల నిర్వహణకు ఉపయోగపడుతుంది.

గోగ్రా, హాట్ స్ప్రింగ్స్ ప్రాంతాలు వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి భారత సైన్యం గస్తీ నిర్వహించడానికి కీలకంగా ఉంటాయి. వీటిలో అలీషా గిరి, బ్రంగ్సా, చాప్చింగల్ పాస్, కనిష్క శిఖరం, కరుణ్ పీర్ పర్వతం, కుక్సెల్, మార్తాండ్ గిరి, పర్చిక్ హిమానీనదం, స్కామి హిమానీనదం, షాచ్మిరిక్ పాస్, ష్కోర్గా వ్యాలీ, జోరావర్ శిఖరం, డెప్రా కంపాస్, డ్రాక్ కార్పో, జోల్మోరి, ఝెనాంగ్, కుమారాయనా పొలింట్, పాన్‌కియాంగ్‌ల్ ఉన్నాయి. గిరి, గురు రిన్‌పోచే, షామల్ లుంగ్‌పా, యాంగ్‌పా నది, మార్ప లోత్సవ రి, మిలరేప కాంగ్రి, శివ రి, మహేశ్వర రి ప్రాంతాలు ఉన్నాయి.

# దేశ ప్రజలంతా మాతో ఉన్నారు



లదేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం విపక్షాలు, విద్యార్థి, పౌర సంఘాలు ఏకతాటిపై నిలబడి ఐక్యపోరాటం చేస్తున్నట్లు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. ఆయన తన నివాసంలో ‘ఇండీ’ కూటమి నేతలకు, పౌర, విద్యార్థి సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రాహుల్‌గాంధీ, ఓటు చోరీకి బాధ్యులైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేశ్ కుమార్‌ను కోర్టు ముందు నిలబెట్టడమే ప్రతిపక్షాల లక్ష్యమన్నారు. సుప్రీం కోర్టుతో పాటు ప్రధాన న్యాయమూర్తిపై తమకు అత్యంత గౌరవం ఉందన్నారు. ఈ విషయంలో న్యాయవ్యవస్థ తన పాత్రను నిర్వర్తిస్తుందని ఆశిస్తున్నట్లు రాహుల్‌గాంధీ తెలిపారు.

మోదీ సారథ్యంలోని ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థను నాశనం చేసిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. జంతర్ మంతర్?ను డినోటిఫై చేయటాన్ని ఆయన ఖండించారు. దేశ ప్రజలంతా తమతో ఉన్నారని రాహుల్ గాంధీ చెప్పారు. దేశ భవిష్యత్తు కోసమే తాము పోరాటం చేస్తున్నామన్నారు. సోమవారం జరిగిన నిరసనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని చెప్పారు. సోమవారం ఢిల్లీ వీధుల్లో తాము చేపట్టిన నిరసనలకు హాజరై, మద్దతు తెలిపిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఓటు చోరీ వెనుక ఎవరున్నా శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టంచేశారు. జజుజ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసేవరకు రాజకీయ, ప్రజా నిరసనలు కొనసాగుతాయని రాహుల్ గాంధీ తేల్చిచెప్పారు.

“మేమంతా ఇక్కడ ఏకతాటిపై, ఒక్కటిగా నిలబడి ఉన్నాం. నేను సోమవారం చెప్పినట్లు సమాంతరంగా నిరసనలు ఏమీ లేవు. అది ఒకే ఒక్క నిరసన. ఆ నిరసన లక్ష్యం కూడా ఒకటే. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించటం. దేశంలో ప్రజాస్వామ్యం, ఎన్నికల వ్యవస్థలు నాశమయ్యాయి. రాజ్యాంగాన్ని చింపివేశారు. నిజమైన ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరణకు మేమంతా కలిసి పోరాటం చేస్తున్నాం. దేశంలో ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియను నాశనం చేశారు. ధ్వంసమైన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే మా లక్ష్యం. జంతర్‌మంతర్‌ను డినోటిఫై చేయడాన్ని ఖండిస్తున్నాం. దేశ ప్రజలంతా మాతో ఉన్నారు. దేశ భవిష్యత్తు కోసమే మేము పోరాటం చేస్తున్నాం. నిన్న జరిగిన నిరసనల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఓటు చోరీ వెనుక ఎవరు ఉన్నా శిక్ష అనుభవించాల్సిందే. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు రాజకీయ, ప్రజా నిరసనలు కొనసాగుతాయి.”

“దేశానికి ఉన్న ఒకే ఒక శత్రువు బీజేపీ. నిరసనలు తెలిపే హక్కును కూడా బీజేపీ లాక్కుంది. ప్రజాస్వామ్యం కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ఓటు చోరీతోనే బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థను జ్ఞానేశ్‌కుమార్ నాశనం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ చోరీ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే ఆపాలి. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ప్రజలు కోపంగా ఉన్నారు. నిరసనలను అణిచివేయాలని చూస్తున్నారు. జంతర్‌మంతర్‌లో నిరసనలు చేయకుండా డీనోటిఫై చేశారు. జంతర్‌మంతర్‌ను డీనోటిఫై చేస్తే నిరసనలు ఎక్కడ చేయాలి? రాజ్యాంగ సంస్థలు ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలుగా మారాయి.” అని ఇండియా కూటమి నేతలు విమర్శించారు.

ఈ తేనీటి విందు భేటీకి ూ×జజ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, శశిథరూర్, పవన్ ఖేఢాతోపాటు ఆర్జేడీ నేతలు తేజస్వీ యాదవ్, మనోజ్ ఝా, జేఎంఎం నుంచి మహువా మాజీ, టీఎంసీ నేత మహువా మొయిత్రా, లెఫ్ట్ నేతలతోపాటు విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ భేటీకి ముందు రాహుల్ గాంధీ ‘ఎక్స్’లో ఓ పోస్టు పెట్టారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఈ ప్రజా ఉద్యమంలో ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉన్నాయని చెప్పారు. తమ పోరాటం కొనసాగుతుందన్నారు. తేనీటి విందు తర్వాత మీడియాతో మాట్లాడనున్నట్లు తెలిపారు. ఆందోళనలన్నీ ఒక్కటే అని రాహుల్ పేర్కొన్నారు.

## దేశ ప్రజలంతా మోదీ, ఎన్డీఏ వైపే-

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రతిపక్షాల తీరుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ సాధిస్తున్న అపారమైన ప్రజాదరణను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ూ×= సాకుతో దేశంలోకి చొరబాటుదారులను ఓటర్లుగా మార్చాలనే కాంగ్రెస్ కుట్రలను దేశ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారని స్పష్టం చేశారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కూటమికి ఘోర పరాజయం తప్పదని అమిత్ షా జోస్యం చెప్పారు. బీజేపీ, మోదీల విజయాన్ని ఏదో ఒక కారణం చెప్పి కొట్టిపారేసే బదులు, కాంగ్రెస్ పార్టీ తమ వైఫల్యాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఒకప్పుడు సుదీర్ఘకాలం ఏలిన రాష్ట్రంలోనే గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ ఒక్క ఎన్నిక కూడా గెలవలేకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. కల్పిత మీడియా ఈవెంట్లు, నిరంతర అబద్ధాల ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం సాధ్యం కాదని హితవు పలికారు. వచ్చే 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించబోతోందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఆయన మిత్రపక్షాలు వరుసగా నాలుగో ఓటమికి సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించారు. “బీజేపీ, మోదీ సాధిస్తున్న ప్రజాదరణను కేవలం ఒక ఎస్ఐఆర్ కారణమని కొట్టిపారేస్తున్నారు. మీరు నిజానికి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒకప్పుడు మీరు సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న ఒక పెద్ద రాష్ట్రంలో(గుజరాత్‌లో), గత 41 ఏళ్లుగా ఒక్క ఎన్నికల్లో కూడా గెలవలేకపోయారు. ఇది మీ పార్టీ తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన విషయం. ఇటీవలే దేశంలో మూడు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ూ×= ముసుగులో చొరబాటుదారులకు రక్షణ కల్పించే మీ వ్యూహాన్ని దేశప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారు. ఇకపై వారు మీ కుతంత్రాలకు లొంగరని నేను రాహుల్ గాంధీకి చెప్పాలనుకుంటున్నాను. 2029లో ఘోర పరాజయాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని రాహుల్, ఆయన సహచరులకు కూడా నేను చెప్పాలనుకుంటున్నాను. 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే భారీ మెజారిటీని సాధించబోతోంది. కాంగ్రెస్ మరొక పరాజయం వైపు, వరుసగా నాల్గో ఓటమి వైపు పయనిస్తోంది. దేశప్రజలు మోదీ, బీజేపీ, ఎన్డీయే వెంటే ఉన్నారు. ఈ సత్యాన్ని మీరు తిరస్కరించలేరు.” రాష్ట్రాలు, ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుస ఓటములు తప్పట్లేదని అమిత్ షా తెలిపారు. గుజరాత్, బంగాల్, తమిళనాడు, యూపీలో కాంగ్రెస్ దారుణ పరాజయం పొందిందన్నారు. ఈ ఓటములకు ఎన్నికల సంఘాన్ని నిందించవద్దని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అన్ని ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిందని, అందుకే కొత్తగా బ్యాలెట్ బాక్సులు అంటోందని ఎద్దేవా చేశారు. ఇవే ఈవీఎంలతో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది కదాని అడిగారు. మీడియా దృష్టిని ఆకర్షించేందుకే ఈ ఆందోళనలు చేస్తుందని దుయ్యబట్టారు. “ఇటీవల దేశంలోని మూడు రాష్ట్రాల్లో బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలో ఉప ఎన్నికలు జరిగాయి. బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేదు. నౌగావ్‌లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి 1,42,000 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. బీజేపీ ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి కైవసం చేసుకుంది. నందిగ్రామ్‌లో బీజేపీ అభ్యర్థి 76శాతం ఓట్లతో గెలిచి 1,22,000 ఓట్ల భారీ ఆధిక్యాన్ని సాధించారు. బంగాల్‌లోని రెజీనగర్‌లో బీజేపీ 75,000కు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించి తృణమూల్ నుంచి ఆ స్థానాన్ని చేజిక్కించుకుంది. అలాగే పుదుచ్చేరిలో మిత్రపక్షమైన ూ×చీ=జకి చెందిన చీణూ అభ్యర్థి 8,482 ఓట్ల తేడాతో గెలుపొందగా, కాంగ్రెస్ కేవలం 22% ఓట్లను మాత్రమే సాధించగలిగింది” అమిత్ షా అన్నారు.

## కేంద్రమంత్రి మురుగన్ రాజీనామా

**అక్కడ బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యం!**

**తమిళనాడులో బీజేపీని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో, కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు.**



కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్ మంగళవారం తన మంత్రి పదవికి, అలాగే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమిళనాడులో బీజేపీని బలోపేతం చేసేందుకు తాను అక్కడికి తిరిగి వెళ్లాలని అనుకుంటున్నట్లు తెలిపారు. ఈ విషయమై మురుగన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుతం సమాచార, ప్రసార శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సహాయ మంత్రి పదవిలో ఉన్న మురుగన్? ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా తన రాజీనామాపై బీజేపీ నాయకుడు ఎల్. మురుగన్ మీడియాతో మాట్లాడారు. “నేను తమిళనాడు వెళ్లాలనుకుంటున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశా. రాష్ట్రంలో మా పార్టీని బలోపేతం చేసి, 2029 ఎన్నికలకు రంగం సిద్ధం చేయాలనుకుంటున్నా. ప్రధాని ఎల్లప్పుడూ తమిళుల ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారు. రెండు రోజుల క్రితం ఆయన తమిళనాడులో కూడా పర్యటించారు. ఆయన పట్ల ప్రజల ఉత్సాహాన్ని, ప్రేమను, ఆప్యాయతను నేను ప్రత్యక్షంగా చూశా. భారతదేశం, తమిళనాడు, బీజేపీ పట్ల మోదీకున్న అంకితభావాన్ని చూశాక, నేను కూడా పార్టీకి మరింత సమయం కేటాయించాలనే కోరిక నాలో కలిగింది. ఆయన నాయకత్వం నుంచి నేను పొందిన స్ఫూర్తి నాలోని బాధ్యతా భావాన్ని మరింత బలపరిచింది. కాబట్టి, ఇప్పుడు నేను క్షేత్రస్థాయికి తిరిగి వెళ్లి, మన కార్యకర్తలతో కలిసి నిలబడాలని భావిస్తున్నా. అంతేకాదు, 2029 లోక్‌సభ ఎన్నికల ముందు తమిళనాడులో బీజేపీని బలోపేతం చేయడానికి పూర్తి సమయం అంకితం చేయాలనుకుంటున్నా. మంత్రి పదవుల నుంచి నాకు ఉపశమనం కలిగించి, పార్టీని బలోపేతం చేయడానికి నన్ను రాష్ట్రానికి పంపాలని ప్రధానమంత్రిని అభ్యర్థించా.”

**భారత మాతకు, తమిళనాడుకు సేవ చేయడం నాకు దక్కిన గొప్ప గౌరవం**

మోదీ నాయకత్వంలో ‘భారత మాత’కు, తమిళనాడుకు సేవ చేయడం తన జీవితంలో దక్కిన అత్యంత గొప్ప గౌరవమని మురుగన్? అన్నారు. సామాన్య పౌరుడి నుంచి కేంద్ర మంత్రి స్థాయి వరకు తాను సాగించిన ప్రయాణాన్ని మురుగన్ గుర్తుచేసుకున్నారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించిన కుటుంబంలో జన్మించిన నేను, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర మంత్రివర్గంలో పనిచేయడం నా జీవితంలో లభించిన గొప్ప అదృష్టం. ఇకపై నేను ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి వెళ్లి, ప్రజలను కలుస్తూ, మన కార్యకర్తలకు అండగా నిలుస్తూ, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలోనూ పార్టీ ఉనికిని విస్తరించడంలో సహాయపడాలనుకుంటున్నాను. ‘సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్’ సందేశాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయాలని, ‘వికసిత్? భారత్’ దిశగా సాగే ప్రయాణంలో ప్రతి కుటుంబం తమ స్థానాన్ని గుర్తించేలా సహాయపడాలని నేను కోరుకుంటున్నాను” అని మురుగన్? పేర్కొన్నారు.

**మురుగన్? రాజకీయ నేపథ్యం**

కాగా, మురుగన్ 2021 సెప్టెంబర్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేస్తున్నారు. 2024 ఏప్రిల్?లో మధ్యప్రదేశ్ నుంచి ఎగువ సభకు తిరిగి ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2030 ఏప్రిల్?లో ముగుస్తుంది. అయితే, తాను తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలనుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన రాజ్యసభ ఎన్నికల్లో ఉత్తర్?ప్రదేశ్ నుంచి కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కూడా బీజేపీ తిరిగి అవకాశం కల్పించలేదు. అయినప్పటికీ, ఆయన కేంద్ర మంత్రివర్గంలో సభ్యుడిగా కొనసాగుతున్నారు. అదేవిధంగా, వినియోగదారుల వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బి.ఎల్. వర్మకు కూడా ఎగువ సభ ఎన్నికలకు తిరిగి నామినేషన్ దక్కలేదు. ఆయన కూడా తన పదవిలో కొనసాగుతున్నారు.

# కోకో, కొబ్బరి ఉత్పత్తుల పరిశ్రమలతో స్థానికంగా ఉపాధి.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్.






**?ఏలూరు , అక్టోబర్ 13**: యువత ఉద్యోగాలపైనే కాకుండా, పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. మంగళవారం పామాయిల్, కొబ్బరి, కోకో పంటలలో ఆధునిక సాగు పద్ధతులపై విజయరాయి ఉద్యాన పరిశోధన కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. కోకో, కొబ్బరి పంటల బోర్డులను ఈ ప్రాంతంలో పెట్టాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం కేంద్రంలోని మంత్రులు, అధికారులతో మాట్లాడి ప్రయత్నిస్తానని ప్రకటించారు. పామాయిల్ పంటకు మంచి భవిష్యత్తు ఉందన్న ఎంపీ, పామాయిల్ పంటపై దిగుమతి సుంకం పెంచి, రైతులను ఆదుకునేందుకు గత ఏడాది తాను కేంద్రం మంత్రులతో, అధికారులతో మాట్లాడి ఒప్పించిన విషయాన్ని గుర్తు చేశారు. దీనితో గత ఏడాది నుంచి మార్కెట్ లో ఆయిల్ పామ్ రైతులకు మంచి ధర లభిస్తోందని, ఇది తనకు ఎంతో సంతృప్తిని కలిగిస్తోందని చెప్పారు.

రైతుల కుటుంబాల నుంచి పారిశ్రామికవేత్తలు తయారు కావాలని కోరారు. రైతుల కుటుంబాలలో చదువుకున్న యువత వేరే దేశాలకు వెళ్ళి ఉద్యోగాల కోసం ప్రయత్నించే బదులు తమ ప్రాంతాల్లోనే సొంతంగా పరిశ్రమలు పెట్టి ఇతరులకు ఉపాధి కల్పిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తన అభిమతం అని తెలిపారు. ఆఫ్రికా దేశాలలో పండే కోకో పంటను దిగుమతి చేసుకుని స్విట్జర్లాండ్, బ్రెజిల్ వంటి దేశాలు ప్రపంచమంతటికీ చాక్లెట్లను ఎగుమతి చేస్తున్నాయన్నారు. కోకో, కొబ్బరి వంటి ఉత్పత్తులతో చాక్లెట్స్ తయారీ వంటి పరిశ్రమలు ఏలూరు ప్రాంతంలో కూడా పెట్టేందుకు మంచి అవకాశం ఉందన్న ఎంపీ, ఈ అవకాశాలపై యువత దృష్టి సారించాలని సూచించారు. ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు రైతుల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా పరిశోధనలపై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. కోకో, కొబ్బరి, పామాయిల్ వంటి పంటలకు భీమా సౌకర్యం లేదనే విషయాన్ని, రైతులకు బ్యాంకుల నుంచి లోన్లు ఇచ్చే సమయంలో వయసు అడ్డంకిగా చూపుతున్నారనే విషయాన్ని సాగర్ అనే రైతు ఎంపీ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ధనుంజయరావు, ఉద్యాన పరిశోధనా కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన సుంకరపాలెం మాజీ సర్పంచ్ తిల్లపూడి నాగేశ్వరరావు






### అమలాపురం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఘనంగా పార్టీలోకి ఆహ్వానం

**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 13**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ తిల్లపూడి నాగేశ్వరరావు భారతీయ జనతా పార్టీలో చేరారు. మంగళవారం అమలాపురంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకుల సమక్షంలో ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, జిల్లా ఇంచార్జి కారంకి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ తిల్లపూడి నాగేశ్వరరావుకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న నాయకులు పార్టీలో చేరడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాజీ సర్పంచ్ తిల్లపూడి నాగేశ్వరరావు పార్టీలో చేరిన సందర్భంగా బీజేపీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుమర్తి బేబీ రాణి, కర్రి చిట్టిబాబు, గుంటూరు జిల్లా ఇంచార్జి యాళ్ళ దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి లు చీకరమెల్లి శ్రీనివాసరావు, సలాది వీరబాబు, కొప్పనాతి దత్తాత్రేయ, జిల్లా అధికార ప్రతినిధి అరిగెల నాని, పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, అయినవిల్లి మండల అధ్యక్షుడు ఎనమల వెంకటరమణ, అంబాజీపేట మండలం అధ్యక్షులు కురస ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైకి తాగునీరు ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

విజయ్‌కు, ఆయన వెంట వచ్చిన అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో చెన్నై నగర తాగునీటి అవసరాలను తీర్చడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరింతగా సహకరించాలని సీఎం విజయ్ అభ్యర్థించారు. దీనిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కృష్ణా నదిలో జలాల లభ్యత గణనీయంగా తగ్గి, ఏపీలోనే తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయినప్పటికీ, పొరుగు రాష్ట్ర దాహార్తిని తీర్చాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఇప్పటికే ఒప్పందం ప్రకారం చెన్నై నగరానికి 4.08 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు చంద్రబాబు వివరించారు. భవిష్యత్తులో ప్రాజెక్టులలో నీటి లభ్యత, అవసరాలను బేరీజు వేసుకుని, మరికొంత నీటిని విడుదల చేసే అంశాన్ని కచ్చితంగా పరిశీలిస్తామని ఆయన విజయ్‌కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కరవు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే గోదావరి–కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టు ఆవశ్యకతను చంద్రబాబు నొక్కి చెప్పారు. ఈ బృహత్తర పథకం రెండు రాష్ట్రాలకే కాకుండా దేశానికే మేలు చేస్తుందని ఆయన వివరించారు. ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు ద్వైపాక్షిక అంశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి.

**దళపతి విజయ్ రాకతో విజయవాడ దద్దరిల్లింది: సీఎం చంద్రబాబు**

తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రాకతో విజయవాడ నగరం దద్దరిల్లిపోతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'విజయవాడ ఉత్సవ్ 2.0' సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ్‌తో కలిసి ఆయన వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు ఉద్విగ్నంగా ప్రసంగించారు. దుర్గమ్మ, భారత్ మాత, తెలుగు తల్లికి జయజయధ్వానాలు పలుకుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, సభకు హాజరైన యువత ఉత్సాహాన్ని చూసి పులకించిపోయారు. "విజయ్ రాకతో మీ ఉత్సాహం చూస్తుంటే విజయవాడ దద్దరిల్లిపోతోంది" అంటూ సభికులను ఉత్తేజపరిచారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక దళపతి విజయ్ మొట్టమొదటిసారిగా మరో రాష్ట్రానికి వచ్చారని, ఆ గడ్డ పవిత్రమైన విజయవాడ కావడం, దుర్గమ్మ తల్లే ఆయన్ను ఇక్కడికి పిలిపించడం సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. తమిళనాడును అభివృద్ధి చేయాలనే బలమైన పట్టుదలతో, కేవలం రెండేళ్లలోనే పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి విజయ్ అని కొనియాడారు. ఆయన పట్టుదల, అంకితభావం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ కమిటీని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు జాతీయ రాజకీయాలు, నదుల అనుసంధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రాలు వేరు కావచ్చు, కానీ మా అందరి అభిమతం ఒకటే. భారతదేశం, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలు బాగుండాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఏదైనా సాధ్యమేనని చెబుతూ, గోదావరి–కావేరి నదుల అనుసంధానం త్వరలోనే జరుగుతుందని ప్రకటించారు. "దుర్గమ్మ తల్లి సాక్షిగా, మన విజయవాడ నుంచే గోదావరి, కృష్ణమ్మ తల్లులు కలుస్తాయి. ఈ మహత్కార్యాన్ని నెరవేర్చగల ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ" అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గోదావరి, కృష్ణ, పెన్నా, తుంగభద్ర, కావేరి నదులు అనుసంధానమై నాలుగు రాష్ట్రాలు సస్యశ్యామలం అవుతాయని వివరించారు. వేదిక కింద ఉన్న యువతను, వారి ఉత్సాహాన్ని చూస్తుంటే భారతదేశ భవిష్యత్తుపై తనకు సంపూర్ణ విశ్వాసం కలుగుతోందని చంద్రబాబు అన్నారు. "టెక్నాలజీ, నాలెడ్జ్‌తో భారత యువత ప్రపంచంలో ఏదైనా సాధించగలదు. మీ ఉత్సాహం చూశాక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టెక్నాలజీ, నాలెడ్జ్‌కు ఆధ్యాత్మికతను జోడించి ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని, విజయవాడ ఉత్సవాలు వంటి కార్యక్రమాలు ఆ ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. అనంతరం, వెండితెరపై కోట్లాది మంది అభిమానాన్ని చూరగొని, ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ప్రసంగించవలసిందిగా చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు.

## తాడేపల్లిగూడెంలో మున్సిపల్ ఇండోర్ స్టేడియం ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే





**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం పట్టణ ప్రజల, క్రీడాకారుల చిరకాల కోరిక అయిన మున్సిపల్ ఇండోర్ స్టేడియం ఎట్టకేలకు ప్రారంభమైంది. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల వైపు మళ్లాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో క్రీడా ప్రతిభకు కొదవ లేదని, అయితే సరైన వసతులు లేక యువత ఇబ్బంది పడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు, క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. ఈ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్, యోగా వంటి క్రీడలు ఆడుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ, ఆర్డీవో ఎం సూర్యారావు, మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు, కూటమి నాయకులు, అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2.2 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. నెల్లూరు జిల్లావో ఎన్‌హెచ్–67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారిని ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన ఈ రహదారి విస్తరణ పనులు సాకారం కావడం సంతోషకరమన్నారు.

ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చేందుకు రహదారి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ రహదారి సమీపంలోని ఆలయంలో 50 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం కొలువై ఉందని, ఈ విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, రహదారికి వాయుపుత్ర మార్గ్ అని నామకరణం చేస్తున్నట్లు పవన్ ప్రకటించారు. "రోడ్డుకు సంబంధించిన విషయం మా దృష్టికి రాగానే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.8.91 కోట్ల వ్యయంతో రోడ్డు పనులను చేపట్టాం. అలాగే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.6.31 లక్షల వ్యయంతో మొత్తం 2.2 కిలోమీటర్ల పొడవునా నాలుగు రోడ్ల విస్తరణ పనులను కూడా చేపట్టాం" –పవన్ కల్యాణ్,ఉప ముఖ్యమంత్రి

గ్రామీణ రహదారులను బలోపేతం చేసేందుకు పల్లె పండుగ కార్యక్రమం కింద 9 వేల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు నిర్మించగా, మరో 10 వేల కిలోమీటర్ల బీటీ రోడ్ల మంజూరు చేశామని పవన్ తెలిపారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా మరో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నుంచి పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు మరికొన్ని పనులకు పవన్ కల్యాణ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

-మొదటిపేజీ తరువాయి

కేటగిరీలలో మరో 350 పోస్టులను, సొసైటీస్ కేటగిరీలో 260 పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పోస్టుల వారీగా ఖాళీలు, రిజర్వేషన్ల వివరాలు, ఇతర ముఖ్య సమాచారంతో కూడిన పూర్తిస్థాయి నోటిఫికేషన్‌ను మరో మూడు వారాల్లో విడుదల చేసే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ఈ ప్రకటన వెలువడింది. పూర్తి నోటిఫికేషన్ తర్వాత ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది.

## రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ ఛైర్మన్లకు రిజర్వేషన్లు ఖరారు

-మొదటిపేజీ తరువాయి

మిగిలిన 14 స్థానాలను అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలో ఉంచారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, అన్ని కేటగిరీలలో కలిపి మొత్తం 14 స్థానాలను మహిళలకే కేటాయించడం విశేషం.

ఓఈ రిజర్వేషన్ల ప్రకటనతో రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలలో సందడి మొదలైంది. ఆయా జిల్లాల్లో రిజర్వేషన్లకు అనుగుణంగా ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయనున్నారు.

జిల్లాల వారీగా రిజర్వేషన్ల పూర్తి వివరాలు:

ఎస్సీ, ఎస్టీ కేటగిరీలు:

తిరుపతి -- ఎస్సీ మహిళ
గుంటూరు -- ఎస్సీ మహిళ
కోనసీమ -- ఎస్సీ మహిళ
ఎన్టీఆర్ -- ఎస్సీ
ప్రకాశం -- ఎస్సీ
పోలవరం -- ఎస్టీ మహిళ
అల్లూరి సీతారామరాజు -- ఎస్టీ
పార్వతీపురం మన్యం -- ఎస్టీ

**బీసీ కేటగిరీలు:**

అనకాపల్లి -- బీసీ మహిళ
శ్రీకాకుళం -- బీసీ మహిళ
విజయనగరం -- బీసీ మహిళ
విశాఖపట్నం -- బీసీ
అనంతపురం -- బీసీ
కర్నూలు -- బీసీ

**అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలు:**

మహిళలు: కృష్ణా, పల్నాడు, తూర్పుగోదావరి, బాపట్ల, కాకినాడ, చిత్తూరు, ఏలూరు.
జనరల్: నెల్లూరు, అన్నమయ్య, మార్కాపురం, నంద్యాల, శ్రీసత్యసాయి, పశ్చిమగోదావరి, వైఎస్ఆర్ కడప.

# కూటమికి బీసీ నినాదం

**కాకినాడ:** ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కార్డు కూటమి

# పరిశుభ్రమైన తాడేపల్లిగూడెం మా లక్ష్యం






## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం అక్టోబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** పట్టణాన్ని ప్రజల సహకారంతో ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తూ పరిశుభ్రమైన తాడేపల్లిగూడెం గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో మంగళవారం ఈ-ఆటోల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ఈ-ఆటోలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణను సులభతరం చేయడం, చెత్తను సక్రమంగా తరలించడం వంటి లక్ష్యాలతో ఈ-ఆటోలు ఎంతగానో ఉపయోగపడనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. వీటి ద్వారా పట్టణంలోని వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టి, వీధులు, రహదారులు, నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వీలవుతుందన్నారు. ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా అందిస్తూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, రోడ్లపై, కాలువల్లో చెత్త వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అధికారులు, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ పట్టణంలో నిరంతర పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎం సూర్యారావు, మున్సిపల్ కమిషనర్ ఎం ఏసుబాబు, తహసీల్దార్ ఎం సునీల్ కుమార్, ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, వర్తనపల్లి కాశి, పట్నాల రాంపండు, పాలూరు వెంకటేశ్వరరావు, కాకర్ల సుభద్ర, పసల కొండా, బేతిన గిరిధర్, పసుమర్తి రామ లక్ష్మణ్, బొడ్డు సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం జనసేన పార్టీ మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించండి

## జనసేన అధినేత డిప్యూటీ సిఎం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు గద్దం విజయలక్ష్మి వినతి

**మచిలీపట్నం అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం జనసేన పార్టీ మేయర్ అభ్యర్థిగా తన పేరును పరిశీలించాలని గద్దం విజయలక్ష్మి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు . మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆదేశానుసారం యువ న్యాయవాది గద్దం విజయలక్ష్మి జనసేన పార్టీ నుండిమేయర్ అభ్యర్థిగా తన పేరునుప్రతిపాదించవలసిందిగా జనసేన పోర్టల్ ద్వారా అర్జీ దాఖలు చేసినట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే గద్దం విజయ లక్ష్మి జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గద్దంరాజు తనయ మచిలీపట్నం జిల్లా కోర్టులో న్యాయవాదిగా సేవలందిస్తున్నారు .గద్దం విజయలక్ష్మి మాట్లాడుతూ మా నాన్న గద్దంరాజు జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ తో 2019 నుండి పార్టీకి నగర అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారని మేము యాదవ సామాజిక వర్గానికి చెందిన వారమని తెలియజేశారు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి తాను కూడా తన తండ్రితో కలిసి పార్టీకి సేవలు అందించినట్లుగా పేర్కొన్నారు. ఆర్థిక హకారంతోమేయర్ బీసీ మహిళ కావడం చేత జనసేన పార్టీ అభ్యర్థిగా తన పేరు పరిశీలించి అవకాశం కల్పించాలని ప్రతిపాదన పంపినట్టు గద్దం విజయలక్ష్మి తెలిపారు.



# అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు 'ఆశా డే'

**మచిలీపట్నం అక్టోబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం యు పి హెచ్ సి నారాయణపురంలో ఆశా డే సమావేశం నిర్వహించారు.సర్వేలు, పరిశుభ్రతపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీరేంద్రనాథ్ పిలుపు యు పి హెచ్ సి నారాయణపురంలో ఆశా డే సమావేశం: సర్వేలు, పరిశుభ్రతపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీరేంద్రనాథ్ పిలుపు మచిలీపట్నం:స్థానిక నారాయణపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో మంగళవారం 'ఆశా డే' సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీరేంద్రనాథ్ పాల్గొని, పట్టణ పరిధిలో నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలు మరియు వైద్య సేవలపై ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్‌లకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ వీరేంద్రనాథ్ మాట్లాడుతూ... ప్రజారోగ్య పరిరక్షణలో ఆశా వర్కర్లు మరియు ఏఎన్ఎమ్‌ల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. ముఖ్యంగా నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్ సర్వేను వేగవంతం చేసి, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని ముందస్తుగానే గుర్తించి ఉచితంగా మందులు అందించాలని



సూచించారు. అలాగే, సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ఫీవర్ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, జ్వరం లక్షణాలు ఉన్న వారి రక్త నమూనాలను సేకరించి తగిన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. ప్రతి వారం క్రమం తప్పకుండా పాటించే 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఇళ్ల పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చూసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు.ఈ సమీక్షా సమావేశంలో హెల్త్ సూపర్‌వైజర్లు రాఘవేంద్రరావు, భట్రాజు సూరిబాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎమ్‌లు మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొండలమ్మ అమ్మవారు శ్రీ గజలక్ష్మీ దేవి అలంకరణ లో భక్తులకు దర్శనం

**గుడివాడ అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి)** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది.11.10.2026 నుండి 20.10.2026 వరకు శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవములులో భాగముగా ది.12.10.2026 వ తేదీ రాత్రి 7.30 ని××లకు శివ జ్యోతి నాట్యాలయం వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, కళాకారుల సమాఖ్య గుడివాడ వారిచే రాత్రి 9.30 ని××లకు 1. రాయబారం పడకసీను, 2.భవాని శంకర సీను 3.సత్య హరిశ్చంద్ర కాటి సీను వంటి సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి. ది.13.10.2026 కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది.11.10.2026 నుండి 20.10.2026 వరకు శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవములులో భాగముగా ఈరోజు ఆశ్వయుజ శుద్ధ తదియ సందర్భముగా శ్రీ కొండలమ్మ అమ్మవారు శ్రీ గజలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనము ఇవ్వటం జరిగినది. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు గారు, సభ్యులు, శ్రీ కళ్ళేపల్లి సుగుణ శేఖర్, శ్రీ మన్నెం వీర నాగేంద్రరావు, శ్రీ వడ్లమూడి రవీంద్ర బాబు, శ్రీమతి నూతలపాటి లక్ష్మీ పావని, పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్ మరియు ఎక్స్- అఫీషియో మెంబర్ శ్రీ రుద్రపాక శరశ్చశ్రీద్ర శివ సంతోష్ శర్మ గారు శ్రీ అమ్మవారి దేవస్థానంలో ఏర్పాట్లను పరివేక్షించినారు. కుంకుమ పూజ మరియు హోమములో పాల్గొనినారు. తొలుత సహస్రనామార్చన, సమస్త లక్షీ ప్రాప్తికి శ్రీ సూక్త, లక్ష్మీ, పురుషసూక్త హవనములు అనంతరం భక్తులు అందరికి దేవస్థానము సిబ్బంది ప్రసాదములు అందజేసినారు. వేమవరం వాస్తవ్యులు శ్రీ మన్నెం రామ్మోహన్ రావు గారు, భక్తులకు ప్రసాదం పంచు నిమిత్తం 5000/-లు విరాళంగా ఇచ్చియున్నారు. ది.15.10.2026 వ తేదిన ప్రసాదం నిమిత్తం విజయవాడ వాస్తవ్యులు శ్రీమతి పమ్మిడి మౌనిక విజయ్ రూ.5000/-లు ఇచ్చియున్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు సందర్భముగా విచ్చేయు భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలుగకుండా దేవస్థానము పరిసర ప్రాంతములలో పారిశుధ్య కార్మికులతో బ్లీచింగ్ చల్లించడ మైనది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్ మెంట్ డా×× గురురాజు ప్రభుత్వ ఉచిత హోమియో వైద్య శిబిరం వారితో ఫ్రీ మెడికల్ క్యాంప్ లు, పోలీస్ డిపార్ట్మెంట్ వారితో ఔట్ పోస్ట్, మెడికల్ ఒ హెల్త్ డిపార్ట్మెంట్ వారితో ఫ్రీ మెడికల్ క్యాంప్ లు మరియు అగ్ని మాపక శాఖ వారు తగు ముందస్తు జాగ్రత్త ఏర్పాటు చేయటమైనది. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమములు, ఉదయం గం. 11.00 లకు విజయవాడ వాస్తవ్యులు కనకదుర్గ కోలాట భజన మండలి వారిచే కోలాటం, మధ్యాహ్నం గం..12.00 లకు శ్రీ విఘ్నేశ్వర భజన బృందం వేమవరం వారిచే భజన, మధ్యాహ్నం గం..3.00 లకు గుడివాడ వారిచే శ్రీ చిన్ని కృష్ణ మహిళా కోలాటం వంటి ార్యక్రమములు జరిగినవి. అనంతరం సాయంత్రం గం×× 5.30 ని××లకు నుండి సాయంకాలార్చన, ఉంజల్ సేవ, పంచహారతులు మంత్ర పుష్పములు, చతుర్వేదస్వస్తి అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగినది. రాత్రి 7.30 ని××లకు శ్రీ అరుణాచలేశ్వర నాట్యాలయం వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, రాత్రి 8.30 ని××లకు శ్రీ షిరిడి సాయి నాట్యమండలి చౌరంపూడి వారిచే సత్యహరిశ్చంద్ర నాటకం నుండి కాటిసీను రాత్రి 9.30 ని××లకు శ్రీ బాల సరస్వతి నాట్యమండలి చిన్నాపురం వారిచే దేవనర్తకి నాటక ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమములు జరుగునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు తెలియజేసినారు.



# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

## క్యాన్సర్‌పై అవగాహనతో పాటు ముందస్తు నిర్ధారణకు ప్రాధాన్యం



**చింతలపూడి, అక్టోబర్ 13 ( మీ వార్త ప్రతినిధి ):**అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఆశ్రం హాస్పిటల్ తో పాటు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో మిషన్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ సంస్థ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ శిబిరం ద్వారా ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు పొందేలా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, యూపీహెచ్ఎస్‌సీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా అధ్వర్యంలో భక్తి, ధర్మం, సామాజిక సమరసత మరియు లోకకల్యాణ భావనలతో





**మచిలీపట్నం అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి)** త్రిశక్తి పీఠం భాస్కరపురం మచిలీపట్నం లో మాతృశక్తి -- దుర్గవాహిని ఆధ్వర్యంలో విశ్వ హిందూ పరిషత్ సమావేశం జరిగింది సమావేశం లో విశ్వ హిందూ పరిషత్ అవశ్యకత వివరించడం జరిగినది ఈ సమావేశంలో జ్యోతి ప్రజ్వలన వసుంధర సుభాషిణి ఝాన్సీ మరియు కోమలి చేశారు తర్వాత మాట్లాడుతూ సమాజ నిర్మాణం లో స్త్రీ పాత్ర గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, దైవానుగ్రహాన్ని పొందుతూ లోకకల్యాణం కోసం ప్రార్థించాలని కోరారు ధర్మో రక్షతి రక్షితః,విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా

# సేవా సంకల్ప అభియాన్--2026 భాగంగా ఉచిత వైద్య శిబిరం



**జంగారెడ్డిగూడెం: అక్టోబర్ 13 ( మీ వార్త ప్రతినిధి ):**మండల పరిధిలోని వేగవరం గ్రామంలో సేవా సంకల్ప అభియాన్--2026లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కుక్కల మాధవరావు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఇటువంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఉపాధ్యక్షుడు కుక్కల నాగ సూర్యచంద్రరావు, వేగవరం టీడీపీ గ్రామ ఉపాధ్యక్షుడు బల్లె సత్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జి కొప్పుల రాంబాబు, డాక్టర్ సందీప్ కుమార్, ఎంపీహెచ్ఈఓ సత్యనారాయణ, సీహెచ్ఓ/ఎంఎల్‌హెచ్‌పీలు నవ్యశ్రీ, రహేల్, ఏఎన్ఎం మల్లిక, ఆశా కార్యకర్తలు నాగదుర్గ, రేవతి పాల్గొన్నారు.ఽ

# లఘు చిత్ర పోటీల్లో డీఆర్జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి




**పెంటపాడు అక్టోబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'స్టాప్ సెక్స్ సెలక్షన్ - సేవ్ ది గర్ల్ చైల్డ్' అనే అంశంపై నిర్వహించిన లఘు చిత్రాల పోటీల్లో డీఆర్జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పెంటపాడు కు చెందిన విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది. కళాశాలలో 3వ బీఎస్సీ జువాలజీ చదువుతున్న ఎన్. ఉమాదేవి అండ్ టీమ్ రూపొందించిన లఘు చిత్రం ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విజేతలకు రూ.30 వేల నగదు బహుమతిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా అందజేశారు. విజేతలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. శ్రీమన్నారాయణ, జువాలజీ విభాగాధిపతి డాక్టర్ గంధం వాణి, డాక్టర్ సుంకర గోపాల్, ఇతర అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# తల్లాడలో టీడీపీ నాయకులతో జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి గడల భేటీ

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై జనసేన శ్రేణులకు ఎమ్మెల్సీ అభ్యర్థి దిశానిర్దేశం

తల్లాడలో టీడీపీ నాయకులతో భేటీ అయిన జనసేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ

త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని పరిశీలించిన నాయకులు



**తల్లాడ, మీ వార్త ప్రతినిధి 13 10.2026** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని నియోజకవర్గంలో జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత వేగవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. తల్లాడ మండలంలో ఇప్పటివరకు జరిగిన పట్టభద్రుల ఓటరు నమోదు వివరాలను ఆయన స్థానిక జనసేన పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడినీ గుర్తించి, వారిచేత ఓటు హక్కు నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని, నమోదు ప్రక్రియను చురుగ్గా ముందుకు తీసుకెళ్లాలని జనసేన శ్రేణులకు ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.?అనంతరం తల్లాడలో తెలుగుదేశం పార్టీ నాయకులతో గడల శ్రీనివాసరావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రజలకు అందించిన నిస్వార్థ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడాలని సూచించారు. నాయకులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు.

**?ఎన్టీఆర్ విగ్రహాన్ని పరిశీలించిన గడల శ్రీనివాసరావు**

ఈ పర్యటనలో భాగంగా తల్లాడలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని గడల శ్రీనివాసరావు పరిశీలించారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను, పనుల పురోగతిని స్థానిక టీడీపీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు ఆయనపై ప్రజలకు ఉన్న అపారమైన అభిమానానికి, గౌరవానికి నిదర్శనమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు రాము, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి నరేష్, మండల నాయకులు పులి రాజేష్, దేవళ్ల ఉపేంద్ర, నరసింహారావు, టీడీపీ జిల్లా పార్లమెంటరీ అడ్‌హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, టీడీపీ మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు, నాయకులు దుగ్గినేని వెంకటేశ్వర్లు, కొమ్మినేని సత్యనారాయణ, కొమ్మినేని నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు కోడూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# జనసేన బాహుబలి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి బ్రహ్మరథం పట్టిన పట్టణ మహిళలు





## రూ.33 కోట్లతో తాడేపల్లిగూడెంలో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**తాడేపల్లిగూడెం అక్టోబర్ 13** తాడేపల్లిగూడెం పురపాలక సంఘం పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పథకం కింద మంజూరు చేసిన 33 కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12, 14, 23, 32, 33 వార్డుల్లో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో రహదారుల అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల రాకపోకలకు సౌకర్యవంతమైన రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం సూర్యారావు, మున్సిపల్ కమిషనర్ ఎం ఏసుబాబు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి,స్థానిక నాయకులు, కూటమి నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ముందస్తు చర్యలలో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డి.ఎస్.పి తిలక్




**రౌతులపూడి సెప్టెంబర్ 13:( మీ వార్త న్యూస్ ప్రతినిధి. )** ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పెద్దాపురం డి.ఎస్.పి., ఎ. బి. జి. తిలక్, ప్రత్తిపాడు సిఐ. సూర్య అప్పారావు మరియు రౌతులపూడి పోలీస్ అధికారి జింకటేశ్వరరావుతో కలిసి రౌతులపూడి మండలం పారుపాక గ్రామంలో అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలను మంగళవారం సందర్శించారు. పెద్దాపురం కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఆదేశాల మేరకు, రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలలో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ సందర్భంగా డి. ఎస్. పి. తిలక్ ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులను పరిశీలించి, గతంలో ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యలు, గ్రామంలోని పరిస్థితులు, ప్రజల మధ్య సత్సంబంధాలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై స్థానికులతో చర్చించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులు సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామ ప్రజలకు ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులు లేదా వర్గాల మధ్య వివాదాలకు దూరంగా ఉండాలని, ఇతరులను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించకూడదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకూడదని అధికారులు ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, నిరాధారమైన వార్తలు మరియు రెచ్చగొట్టే సందేశాలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు పంపవద్దని సూచించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, ఓటర్లను బెదిరించినా, ఎన్నికల శాంతియుత వాతావరణానికి భంగం కలిగించే ప్రయత్నాలు చేసినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, గ్రామంలో ప్రశాంతమైన వాతావరణాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని, ప్రజల భద్రతకు మరియు శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని అధికారులు స్పష్టం చేశారు.

**కాకినాడ జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి:**

ఎన్నికల సమయంలో శాంతి, సంయమనం పాటించండి. ప్రజాస్వామ్య విలువలను గౌరవించండి. చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖకు సహకరించండి.

## శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల మూడోరోజు...

.శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి అలంకరణ



**గుడివాడ అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి)** గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల మూడోరోజు....శ్రీ కాశి అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు. ఉత్సవాల నాలుగో రోజు బుధవారం శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో.... అమ్మవారి భక్తులకు దర్శనమీస్తారని ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ పట్టపు చిన్న, ఈవో కందుల గోపాలరావు తెలిపారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీటీసీ నాలి శ్రీను.



**జీలుగుమిల్లి.. (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని పి అంకంపాలెం గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా దేవి శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. సోమవారం శ్రీ కనకదుర్గ అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ కనకదుర్గ అమ్మవారిని ఎంపీటీసీ నాలి శ్రీను దర్శించుకుని ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు గ్రామం పై సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండేటట్లు అమ్మవారి ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు తోట బాలు. పాలగాని నాగరాజు. రాజు. తదితరులు పాల్గొన్నారు.

## భూ రీసర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి..



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.13.10.2026** తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో భూ రీసర్వేను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. మంగళవారం ఆ గ్రామంలో సర్వే జరుగుతున్న తీరును స్థానిక తహసిల్దార్ కరుణాకర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. భూ సర్వేను పారదర్శకంగా చేయాలని ఆదేశించారు. రైతుల భూమి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సర్వే చేయాలని సూచించారు. మొదట విడతలో భాగంగా లక్ష్మీపురం, కుర్నవల్లి, తెలగారం, బసవాపురం గ్రామాల్లో భూ సర్వే కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## ఇంజినీరింగ్, సైన్స్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

ఏపీ నిట్ డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ సందీప్



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 13** ఇంజినీరింగ్, సైన్స్ కోర్సులను అభ్యసించడం ద్వారా విద్యార్థులకు విస్తృతమైన ఉపాధి, పరిశోధన అవకాశాలు లభిస్తాయని ఏపీ నిట్ డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డాక్టర్ వి.సందీప్ తెలిపారు. విద్యార్థులు తమ ఆసక్తి, నైపుణ్యాలకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత విద్యలో రాణించాలని సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయానికి (పెదవేగి) చెందిన 55 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు మంగళవారం ఏపీ నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ఇంజినీరింగ్, సైన్స్ విద్యకు ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేశారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలని, అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి విద్యాసంస్థలను సందర్శించడం వల్ల విద్యార్థులకు ఉన్నత విద్యా విధానాలు, ప్రయోగశాలలు, పరిశోధనలపై ప్రత్యక్ష అవగాహన కలుగుతుందని, ఇటువంటి పర్యటనలు విద్యార్థుల ఆలోచనా పరిధిని విస్తృతం చేసేందుకు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. అనంతరం విద్యార్థులు నిట్ ప్రాంగణంలోని ఇండోర్ స్టేడియం, ప్రయోగశాలలు, గ్రంథాలయం, వర్క్‌షాప్‌లను సందర్శించారు. అక్కడి సౌకర్యాలను పరిశీలించడంతోపాటు వివిధ యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రావు, కుమారి, శ్రీకాంత్, జలజ, దక్షిత తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ 3.0లో సఖినేటిపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభించిన --ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

**రాజోలు అక్టోబర్ 13** సఖినేటిపల్లి మండలంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా రూ.4 కోట్ల వ్యయంతో మంజూరైన 38 రోడ్ల నిర్మాణ పనులకు సఖినేటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆంబోతు గుడి వద్ద రాజోలు ఎమ్మెల్యే శ్రీ దేవ వరప్రసాద్ శంకుస్థాపన చేశారు. అనంతరం సువర్ణపేట కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గారు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల్లో రహదారుల నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామీణ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.




సఖినేటిపల్లిలంక గ్రామంలో పుష్కరాల నిధులు రూ.92 లక్షల వ్యయంతో కేఎన్ఎఫ్ రోడ్డు నుంచి గాంధీనగర్ వరకు 1.150 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న సీసీ రోడ్డుకు గాంధీబొమ్మ వద్ద రాజోలు ఎమ్మెల్యే శ్రీ దేవ వరప్రసాద్ గారు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే పుష్కరాలకు వచ్చే భక్తులతో పాటు స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి రానున్నాయి.

# ఆరు దశాబ్దాల నిషేదిత భూములకు శాశ్వత పరిష్కారం





## ఎమ్మెల్యే బొలిశెట్టి, కలెక్టర్ నాగరాణి లకు కృతజ్ఞతలు తెలిపిన పడాల గ్రామ ప్రజలు

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** ఆరు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న సెక్షన్ 22-ఏ నిషేధిత భూముల సమస్యను పరిష్కరించినందుకు పడాల శ్రీరామ్ నగర్ గ్రామ ప్రజలు స్థానిక శాసనసభ్యుడు ప్రభుత్వ విప్, బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిలకు కృతజ్ఞతలతో కూడిన అభినందనలు తెలిపారు.మంగళవారం పడాల శ్రీరామ్ నగర్ లో నిర్వహించిన పట్టా భూముల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. అనాదిగా అపరిష్కృతంగా ఉన్న పడాల గ్రామ ప్రజల పట్టాల పంపిణీ సమస్యను పరిష్కరించిన రెవెన్యూ అధికారులను అభినందించారు. భూ సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ త్వరితగతిన చర్యలు తీసుకుని భూమి పట్టాల పంపిణీకి కృషి చేశారన్నారు. జిల్లాలో పేద ప్రజల సమస్యలను పీజీఆర్ఎస్ లో పరిష్కరించడంలో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కృషి చేస్తానని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. పడాల గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించామని, అంగన్వాడీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సెక్షన్ 22-ఏ కింద హక్కులు లేని భూమిని వినియోగించుకునే విధానం తెలియక ప్రజలు ఇబ్బందులు పడేవారని, భూ సమస్యలు, పట్టాల పంపిణీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తోందని చెప్పారు. జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. పడాల శ్రీరామ్ నగర్ లో 79 మందికి సంబంధించి సెక్షన్ 22-ఏ సమస్య పరిష్కరించాల్సి ఉండగా, 39 మందికి భూ పట్టాలను పంపిణీ చేశామని చెప్పారు. దర్శిపర్రు, పెంటపాడు, దండగర్ర గ్రామాల్లో 22-ఏ రెవెన్యూ పరమైన ఇబ్బందులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ చట్టపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని భూ సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం 39 మందికి పట్టా భూములను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎం సూర్యారావు, తహసీల్దార్ ఎం సూర్యరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, బీజేపీ నాయకులు నరిశె సోమేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ లు కామిశెట్టి శ్రీనివాస్, కాజులూరి మల్లేష్, సాల్మన్ రాజు, కొల్లి సూరి ప్రకాష్, వాడపల్లి సుబ్బరాజు, రాజేంద్రప్రసాద్, కొణగళ్ల హరినాథ్, ఉప్పల కృష్ణ, టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి..

## జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్..





**రంపచోడవరం,అక్టోబర్,13(మీ వార్త ప్రతినిధి):** స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికలకు నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా జిల్లాలోని అధికారులు సిబ్బంది సిద్ధంగా ఉండాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం స్థానిక ఐటిడిఏ సమావేశపుహాల్లో 12 మండలాలలో సంబంధించిన ఏఈఆర్వోలతో,ఈ ఈ ఆరోలతో, బిఎల్ఓ లతో స్థానిక సంస్థ ఎన్నికలకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ కె.దినేష్ కుమార్,రంపచోడవరం సబ్ కలెక్టర్ పృథ్వి రాజ్ కుమార్,జడ్పీ సీఈవో కిషోర్ కుమార్,జిల్లా పంచాయతీ అధికారి జి.భాస్కర్,డోమా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంప్రసాద్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. రిజర్వేషన్ల నిర్ణయం నుంచి భవిష్యత్తులో ఎన్నికల నిర్వహణ వరకు ప్రతి దశలోనూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి బాధ్యతతో, అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు ఆయన సూచించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ ) అమలులో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.ఎన్నికలు స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు తమ విధులను నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి నిబంధనలు పాటించాలని,ఏ రాజకీయ పార్టీకి లేదా అభ్యర్థికి అనుకూలంగా వ్యవహరించకుండా ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన తెలిపారు.ప్రతి చర్య నిబంధనలకు అనుగుణంగా ఉండాలని,ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ప్రతిబింబించాలని అధికారులకు ఆయన సూచించారు. నిబంధనల అమలులో అధికారులు అత్యంత కఠినంగా, అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి,ప్రతి నిబంధనను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం ఆయన చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు, నిర్లక్ష్యానికి తావులేకుండా, పూర్తి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సుల సంఖ్య, పోలింగ్ కేంద్రాలు,ఓటర్ల సంఖ్య తదితర వివరాలను సంబంధిత మండల రెవెన్యూ అధికారులు సమన్వయంతో మరోసారి పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన బ్యాలెట్ బాక్సుల పరిమాణం,వాటి లభ్యతను పరిశీలించి,చిన్నవి, మధ్యస్థం,పెద్దవి ఎంత సంఖ్యలో అవసరమో అంచనా వేయాలని ఆయన సూచించారు.జిల్లాలో రిజర్వు బ్యాలెట్ బాక్సులతో కలిపి సుమారు 2,600 బ్యాలెట్ బాక్సులు అవసరమవుతాయని ప్రాథమికంగా అంచనా వేసిన నేపథ్యంలో ఆ సంఖ్యను క్షేత్రస్థాయిలో ధృవీకరించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు.

ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు,ఇతర సంబంధిత ఎన్నికల అధికారులు కీలక బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి స్థాయిలో అధికారుల విధులు, బాధ్యతలు స్పష్టంగా నిర్ధారించి, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు, విధుల వివరాలు ముందుగానే అందించి, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు.రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, కనీస సౌకర్యాల లభ్యతను నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. సౌకర్యాల కొరత ఉన్న కేంద్రాలను గుర్తించి, ఎన్నికలకు ముందుగానే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

ఎన్నికల విధులకు నియమించిన నోడల్ అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని,పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల సంఖ్య సాధారణ ఎన్నికలతో పోలిస్తే ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున,ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందన్నారు.జిల్లా పరిషత్‌కు సంబంధించిన ఎన్నికల ప్రక్రియలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి దశను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రిజర్వేషన్ల కేటాయింపు, వార్డుల విభజన, సంబంధిత ఎన్నికల వివరాల్లో ఏవైనా మార్పులు అవసరమైతే, వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి దశలోనూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల నిర్ధారణను జనాభా ప్రాతిపదికన, అమలులో ఉన్న ప్రభుత్వ నిబంధనలు మరియు మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.రిజర్వేషన్ల రొటేషన్ ప్రక్రియలో గత ఎన్నికల్లో ఏ స్థానాలు రిజర్వు చేయబడ్డాయి, ప్రస్తుత ఎన్నికలు రెండో సాధారణ ఎన్నికలు కావడంతో ఏ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించాలనే అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని ఆయన తెలిపారు.రిజర్వేషన్ల కేటాయింపులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా గత ఎన్నికల రికార్డులను పరిశీలించి, జనాభా వివరాలను ధృవీకరించి,ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టీ రిజర్వేషన్ల కేటాయింపును జనాభా ప్రాతిపదికన, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు,ప్రతి పోలింగ్ బూత్ లను క్షుణ్ణంగా పరిశీలించి ఏ ఏ సమస్యలు ఉన్నది ఏమేమి ఏర్పాటు చేయవలసి ఉన్నది లాండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అదేవిధంగా రూట్లు జోన్లు అదేవిధంగా ఎన్నికలకు సంబంధించిన వాహనాలు తదితర ఏర్పాట్లకు సంబంధించిన నివేదికలు తయారుచేసి ఒక రోజులో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ అహ్మద్ షరీఫ్, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ దాసరి రత్నాకరరావు,డిడిఓ మహేశ్వర రావు,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం,పీహెచ్ఓ నరేంద్ర కుమార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్, డిఎల్ పిఓ ఎర్రంశెట్టి రాజు,జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు,డి ఎం అండ్ హెచ్ ఓ పి.సరిత,ఐసిడిఎస్ పిడి కే ఉమా,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, రవికుమార్,తాసిల్దార్లు సిహెచ్ బాలాజీ, కరక సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాసరావు,అమ్మాజీ, తేజస్విని, స్వామి,ఎంపీడీవోలు కె. బాపన్న దొర,ప్రసాద్,సాల్మన్ రాజ్,లక్ష్మణరావు, యాదగిరిశ్వరరావు,కుమార్, ఎస్ శ్రీనివాసరావు,బిఎల్ వోలు,ఏఈ ఆర్ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన నారపోగు వెంకట్..



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.**13.10.2026 ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో సీఎంని తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమం విజయవంతం పట్ల ఆయన మంత్రులతో కలిసి సీఎంను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మానుకొండూర్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్ కవంపల్లి సత్యనారాయణ, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## తాడేపల్లిగూడెం మున్సిపల్ చైర్మన్ రేసులో గొర్రెల శ్రీధర్



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మున్సిపల్ చైర్మన్ పదవి రేసులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ పేరు తెరపైకి వచ్చింది.రాజకీయ అనుభవం కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందిన శ్రీధర్ పేరు చైర్మన్ పదవికి సంబంధించి చర్చల్లో వినిపిస్తోంది. మున్సిపల్ పాలనలో గతంలో పని చేసిన అనుభవం ఉన్న నేపథ్యంలో ఆయన పేరు పోటీలో ఉండటం ఆసక్తికరంగా మారింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా తాడేపల్లిగూడెంలో పార్టీ బాధ్యతలు ఎవరికి అప్పగించినా శ్రీధర్ వెన్నంటే ఉండి పార్టీ గెలుపునకు, పార్టీ ప్రతిపాదించిన నాయకుల గెలుపునకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. అన్ని వర్గాల్లోనూ నియోజకవర్గంలోని పట్టణంలోనూ, గ్రామాల్లోనూ గొర్రెల శ్రీధర్ అంటే తెలియని వారు ఉండకపోవచ్చు. రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు శ్రీధర్ పరిశీలకుడిగా పనిచేసిన అనుభవం కూడా ఉంది.

## ఏఎస్‌డీ ఓటర్ల జాబితా పరిశీలనను పక్కాగా చేపట్టాలి.

నోటీసుల జారీ,విచారణ ప్రక్రియలో 100 శాతం పురోగతి..

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కె. దినేష్ కుమార్..






**రంపచోడవరం,అక్టోబర్ 13(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**పోలవరం జిల్లాలో ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఏఎస్‌డీ ఓటర్ల జాబితా పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ సూచించారు. ఇందులో భాగంగా రాజవొమ్మంగి మండలం దూసరిపాము పోలింగ్ కేంద్రం (పీఎస్--81) పరిధిలో ఏఎస్‌డీ జాబితా ధ్రువీకరణ ప్రక్రియను చేపట్టారు.జిల్లాలోని 11 మండలాల పరిధిలో ఉన్న 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 16,182 నోటీసుల జారీ, విచారణ ప్రక్రియలో అక్టోబర్ 13 నాటికి 100 శాతం పురోగతి నమోదైంది. నోటీసుల జారీకి పెండింగ్ లేకుండా, జారీ చేసిన నోటీసులన్నింటినీ అందించి, విచారణలను పూర్తి చేసినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. రంపచోడవరం డివిజన్‌లో 2,912, చింతూరు డివిజన్‌లో 13,270 నోటీసులకు సంబంధించి విచారణ ప్రక్రియ పూర్తయింది.డీఈఓ లాగిన్ ద్వారా చేపట్టే ధ్రువీకరణ ప్రక్రియలో భాగంగా జిల్లావ్యాప్తంగా 8,303 కేసులకు సంబంధించిన భౌతిక దస్త్రాల పరిశీలన నమోదైంది. ఇందులో రంపచోడవరం డివిజన్‌లో 1,165, చింతూరు డివిజన్‌లో 7,138 కేసులు ఉన్నాయి. మిగిలిన కేసులకు సంబంధించి ధ్రువీకరణ, డేటా నమోదు ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఓటర్ల జాబితా స్వచ్ఛతను కాపాడటంతో పాటు అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి పరిశీలన, సంబంధిత రికార్డుల ధ్రువీకరణ ఆధారంగా మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని, ఎన్నికల మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.

## మల్లవోలు శివాలయంలో దసరా మహోత్సవాలు

గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**గూడూరు అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి)** కృష్ణా జిల్లా, గూడూరు మండలం, మల్లవోలు గ్రామంలోని ప్రముఖ శివాలయంలో శరన్న దసరా మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడవ రోజు అమ్మవారు సర్వసిద్ధ ప్రదాయిని, వేదమాత అయిన శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు అభయమిస్తూ దివ్యదర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా ఉదయం నుంచే ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, వేదమంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. గాయత్రీ దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సకల వేద పారాయణ ఫలితం లభిస్తుందని, భక్తుల బుద్ధులను సన్మార్గాన నడిపిస్తుందని అర్చకులు తెలిపారు.గ్రామం మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# మారేడుమిల్లి మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం తక్షణమే చెపట్టాలి.

## సిపిఎం ప్రాంతీయ కమిటీ డిమాండ్..





**మారేడుమిల్లి,అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి):** మారేడుమిల్లి మండల కేంద్రంలో జెడ్పీ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించి బస్టాండ్ నిర్మించాలని గిరిజన యువత ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల.వాణిశ్రీ మాట్లాడుతూ మారేడుమిల్లి మండల కేంద్రాల్లో ఉన్నటువంటి జెడ్పీ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని మండల కేంద్రంలో ఉన్నటువంటి గిరిజన యువత నిరసన కార్యక్రమం చేపట్టారనీ ఈ యొక్క నిరసన కార్యక్రమానికి సిపిఎం ప్రాంతీయ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ,దీక్ష శిబిరం వద్ద కూర్చోవడం జరిగిందని ఆమె అన్నారు.మారేడుమిల్లి మండల కేంద్రంలో అధికారులకు, ప్రభుత్వానికి, టూరిజం అభివృద్ధి మీద ఉన్న శ్రద్ధ బస్టాండ్ నిర్మించడంలో లేదని ఆమె ఆరోపించారు దూర ప్రాంతాల నుండి మారేడుమిల్లి మండల కేంద్రానికి వస్తున్నటువంటి గిరిజనులు, టూరిస్టులు బస్టాండ్ లేక అనేక అవస్థలు పడుతున్నారనీ అనేక పత్రికల్లో సోషల్ మీడియాలో వస్తున్నప్పటికీ అధికారులు ఏమాత్రం బస్టాండ్ నిర్మాణానికి చొరవ చూపకపోవడం అత్యంత దారుణమని అన్నారు. గిరిజన ప్రజల పట్ల ఇలాంటి నిర్లక్ష్య ధోరణి అధికారులకు తగదనీ తక్షణమే బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు చేపట్టాలని సిపిఎం ప్రాంతీయ కమిటీ ఈ సందర్భంగా డిమాండ్ చేసింది. ప్రభుత్వం అధికారంలో ఉందనీ మండల కూటమి నాయకులు గిరిజన పెద్దల అభిప్రాయాలు తీసుకోకుండా , మండల అధికారులు లేకుండా సొంత నిర్ణయాలతో తమ సౌలభ్యం కోసం శంకుస్థాపనలు చేయటం సరికాదని ఈ పద్ధతిని కూటమి నాయకులు మానుకోకపోతే గిరిజన ఉద్యమం ఉవ్వెత్తున లెగుస్తుందని ఈ సందర్భంగా మారెలిమిల్లి కూటమి నాయకులకు ఆమె తెలియజేశారు. అధికారం ఉన్నది గిరిజన ప్రజల మనుగడ కాపాడే విధంగా ఉండాలని వారి సమస్యల పరిష్కారం దిశగా నడవాలని అలా కాకుండా సొంత సౌలభ్యాల కోసం సొంత నిర్ణయాలు తీసుకోవడం ఏ మాత్రం సమంజసమో ఆలోచించుకోవాలని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా మండల కేంద్రంలో ఉన్నటువంటి గిరిజన పెద్దలతో ప్రభుత్వ అధికారులు ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టి తద్వారా మారేడుమిల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి జడ్పీ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కమిటీ డిమాండ్ చేస్తుంది. అలా కాదని మండల కూటమి నాయకులు సొంత నిర్ణయాలతో ముందుకు వెళితే మండల గిరిజన ప్రజలందరితో కలెక్టరేట్ ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కమిటీ హెచ్చరిక చేసింది.ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్నటువంటి గిరిజన యువత పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియజేశారు.

# బందరు మేయర్ పదవి యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలి.

**మచిలీపట్నం అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి)** కృష్ణాజిల్లా మచిలీపట్నం...... బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం అధ్వర్యంలో ఈరోజు పీకాక్ రెసిడెన్సీలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పల్లపాటి వెంకట్రావు (చినబాబు) మాట్లాడుతూ బందరు మేయర్ పదవి బీసీ మహిళకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కావున మేయర్ పదవి తమ సామాజిక వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి యాదవ సామాజిక వర్గం పార్టీకి వెన్నుదన్నుగా ఉండి ఎన్నో పోరాటాల్లో పాల్గొనదని కానీ సామాజిక వర్గానికి పార్టీ అంతగా ఉపయోగపడలేదని కావున ఈసారైనా బందరు మేయరు పదవి తమ సామాజిక వర్గానికి కేటాయించి బందరు అభివృద్ధికి తమవంతు కృషి జరిపించగలమని ఆయన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుకి విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత మొట్టమొదటి బందరు శాసనసభ్యులు తమ సామాజిక వర్గానికి చెందిన బొర్రా వెంకట్ స్వామి తదనంతరం పార్లమెంట్ సభ్యులు కేపీ రెడ్డయ్య మున్సిపల్ చైర్మన్ బచ్చుల అర్జునుడు ల తర్వాత తమ సామాజిక వర్గానికి పెద్దపీట వేయలేదని కానీ ఇప్పుడు అవకాశం వచ్చింది గనుక తమ సామాజిక వర్గానికి మేయర్ పదవి కేటాయించి బందరు అభివృద్ధిలో తమను భాగస్వామి చేయాలని ఆయన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం నాయకులు పల్లపాటి వెంకట్రావు (చిన్నబాబు), బొర్రా శ్రీనివాసరావు,గొరిపర్తి రాము, అరేపు బుడ్డయ్య, దేవబోయిన కృష్ణ,ఎంపరాల సత్యనారాయణ,నీలపాల కృష్ణ, బోయిన సత్యనారాయణ, గంగుల నాంచారయ్య,బోయిన అంతర్వేది, డొక్కుతాతారావు,డొక్కు వెంకటేశ్వరరావు, గొరిపర్తి గోవిందరాజులు,తోట నాంచారయ్య,గడ్డం సుబ్బారావు మరియు సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# పార్టీ కార్యక్రమాలకు ముందు - గిరిజనుల బ్రతుకులు మనకెందుకు.!!

ఇంకెన్నాళ్లు ఈ డోలిమోతతో మా బ్రతుకులు.

అర్ధరాత్రి మృతదేహాన్ని డోలిలో మోసుకెళ్లిన రంజనివలస గ్రామస్తులు.

గిరిజన ప్రాంతాల్లో మారని మౌలిక వసతుల పరిస్థితి.

**అనంతగిరి,అక్టోబర్ 13 ( మీ వార్త )** అనంతగిరి మండలానికి వేటు దూరంలోనే ఈ దుస్థితి మరుమూల గిరిజన ప్రాంతాల పరిస్థితి ఏమిటో అధికారులకు,ప్రజాప్రతినిధులకె తెలియాలి...దేశం ఎంతో అభివృద్ధి చెందుతోందని నాయకులు పదే పదే చెప్తున్నా,గ్రామీణ ప్రాంతాల్లో పల్లె ప్రజల రవాణా కష్టాలు మాత్రం తీరడం లేదు.కనీస రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అనంతగిరి మండలం కొండిబ పంచాయితీ రంజనివలస గ్రామంలో కొర్ర కమల (52) అనే మహిళ శృంగవరపుకోట ఏరియా ఆసుపత్రిలో తెల్లవారుజామున రెండు గంటల సమయంలో మృతి చెందడంతో మంగళవారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహాయంతో మృత దేహాన్ని అంబులెన్స్ ద్వారా కప్పటివలస వరకు తీసుకువచ్చారు.కప్పటివలస నుండి రంజనివలసకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో సుమారు 3 కిలోమీటర్ల దూరం గ్రామస్తులు డోలి మోత ద్వారా మృతదేహాన్ని స్వగ్రామానికి మోసుకు వెళ్లిన సంఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసింది.ఆపద సమయంలో ఆస్పత్రికి వెళ్లాలన్నా,చివరికి మరణించిన వారిని స్మశానానికి లేదా ఇంటికి తరలించాలన్నా నరకయాతన అనుభవించిన దుస్థితి రంజనివలస గ్రామం లో వెలుగుచూసిన ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది.గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో అర్ధరాత్రి వేళ గ్రామస్తులు,బంధువులు తీవ్ర అవస్థలు పడ్డారు.చీకట్లోనే మోకాళ్ల లోతు గుంతలు,ఉన్న మార్గంలో సుమారు మూడు కిలోమీటర్ల దూరం మృతదేహాన్ని డోలి కట్టుకుని కిలోమీటర్ల మేర నడుచుకుంటూ మోసుకెళ్లాల్సి వచ్చింది.అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా రాని పరిస్థితి:గ్రామానికి కనీస రహదారి సౌకర్యం లేకపోవడంతో అంబులెన్స్ లేదా ఇతర వాహనాలు రావడానికి వీలుపడటం లేదు.దీంతో గర్భిణులు,ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులు, వృద్ధులను ఆస్పత్రికి తరలించాలన్నా డోలి మోతలే శరణ్యమవుతున్నాయి.రాత్రి సమయంలో ఏదైనా అత్యవసరం వస్తే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతోందని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**రంజనివలస గ్రామస్తుల విజ్ఞప్తి.**

ఎన్నో ఏళ్లుగా రోడ్డు వేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులు తప్ప తర్వాత తమ బాధలను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి,తమ గ్రామానికి కనీస రోడ్డు సౌకర్యం కల్పించి రవాణా కష్టాల నుండి విముక్తి కలిగించాలని గ్రామప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# బీసీ కాలనీలో గ్రామస్తులతో ఎన్నికలపై అవగాహన

## పోలవరం ఎస్సై పి. అప్పారావు

**పోలవరం మీ వార్త అక్టోబర్ 13** ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, పోలవరం డీఎస్పీ యు. రవిచంద్ర సూచనలతో, పోలవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. కృష్ణకుమార్ ఆధ్వర్యంలో పోలవరం ఎస్సై పి. అప్పారావు పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ పోలింగ్ బూత్‌లను సందర్శించి, ఎన్నికల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం పోలవరం బీసీ కాలనీలో గ్రామస్తులతో ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అన్ని విధాలా భద్రత కల్పిస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో యువతతో పాటు గ్రామస్తులు ఎటువంటి గొడవలు, కొట్లాటలు, వివాదాలు, ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రజలకు సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత, నూతన క్రిమినల్ చట్టాలు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, బాలలపై జరిగే నేరాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని, మహిళలు మరియు బాలల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం, విక్రయం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ప్రశాంతమైన, స్వేచ్ఛాయుతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలవరం పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.



# పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి



**కుక్కునూరు, అక్టోబర్ 13 (మి వార్తా ప్రతినిధి)** ఆశా వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న సెప్టెంబర్ నెల వేతనాలను వెంటనే చెల్లించాలని ఎన్ పి సిఐ లింకింగ్ సమస్యలతో నిలిచిపోయిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు ఏలూరు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు కుక్కునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ, ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ, వేతనాలు సకాలంలో అందక ఆశా వర్కర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఆశా వర్కర్లకు సెప్టెంబర్ నెల వేతనాలు ఇంకా చెల్లించలేదని, ఇతర జిల్లాల్లో వేతనాల చెల్లింపులు జరుగుతున్నప్పటికీ ఏలూరు జిల్లాలో జాప్యం జరుగుతోందని అన్నారు. అదేవిధంగా, చీూజ× లింకింగ్ సమస్యల కారణంగా కొంతమంది ఆశా వర్కర్లకు రూ.2,800 చొప్పున పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆశా వర్కర్ల పెండింగ్ వేతనాలు, బకాయిలను చెల్లించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని సాయికిరణ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ కార్యదర్శి కారం రాజేశ్వరి, ఆశా వర్కర్లు ఆదెమ్మ, మార్తమ్మ, కుమారి, సుజాత, చుక్కమ్మ, తులసమ్మ, గిరి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ చైర్మన్ రేసులో జాలెం శ్రీనివాసరాజా



**మామిడికుదురు అక్టోబర్ 13(తెలుగు రాష్ట్రం ప్రతినిధి)** జనసేన పార్టీ కొణిదెల పవన్ కళ్యాణ్ స్థాపించినప్పుడు మామిడికుదురు మండలం ఎస్సీ సామాజిక వర్గము నుండి మొదటిగా జెండా పట్టుకున్న వ్యక్తి విద్యావంతుడు ప్రముఖ న్యాయవాది జాలం శ్రీనివాస రాజా. సామాన్య కార్యకర్తగా తన ప్రస్తావన మొదలుపెట్టి మండల అధ్యక్షునిగా, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ నెంబర్ గా పనిచేస్తూ ,జనసేన పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు.మండలంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలు తన సమస్యలుగా భావిస్తూ పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. మండలంలో ఎవరితో వివాదాలు లేకుండా సామ్యుడుగా ,అందరూ వాడుగా కలిసిమెలిసి ఉండటం తన గొప్పతనం. నిరంతరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కి అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జడ్పిటిసి చైర్మన్ గా జనసేనకి కేటాయిస్తే జాలం శ్రీనివాస రాజాకి ఇవ్వాలని జనసేన పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు కోరుకుంటున్నారు. జనసేన పార్టీ అధిష్టానం శ్రీనివాస రాజా సేవల గుర్తించి జడ్పిటిసి చైర్మన్ ఇవ్వాలని ప్రజలు ఆకాంక్ష..

# మున్సిపల్ చైర్మన్ బరిలో మైలవరపు గోపాలకృష్ణ



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థిగా మైలవరపు గోపాలకృష్ణ పేరు తెరపైకి వచ్చింది. ఆయన పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. బీసీసీబీ మాజీ డైరెక్టర్ గా, బొమ్మిడి సొసైటీ అధ్యక్షుడిగా వివిధ పదవులు చేపట్టిన గోపాలకృష్ణ,మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ అనుచరుడు. జనసేన ఆవిర్భావం నుంచి పార్టీలో కీలకంగా పనిచేస్తున్నారు. ఫెర్టిలైజర్స్ వ్యాపారంలో సుదీర్ఘకాలంగా ఉన్నారు. తాడేపల్లిగూడెం, ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కుటుంబ సభ్యులతో రాజకీయ అనుబంధం కలిగిన మైలవరపు గోపాలకృష్ణ అజాతశత్రువుగా, అందరివాడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. గతంలో ఉంగుటూరు, తాడేపల్లిగూడెం జనసేన టికెట్ ఆశించినా, అధిష్టానం నిర్ణయం మేరకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు మద్దతు పలికి వెన్నంటే ఉన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా మైలవరపు గోపాలకృష్ణ అభ్యర్థిత్వం పట్ల సుముఖంగా ఉన్నట్లు సమాచారం.ఎమ్మెల్యే బొలిశెట్టి ఆశీస్సులు మెండుగా ఉండటంతో త్వరలో జరిగే కూటమి సమావేశంలో అభ్యర్థిత్వంపై నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. దాదాపు రెండు దశాబ్దాలుగా భూపాల్ నగర్ లో నివాసం ఉంటున్న మైలవరపు గోపాలకృష్ణ కుమారుడు వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. తాడేపల్లిగూడెం ప్రభాత టాకీస్ సెంటర్లో పవన్ కళ్యాణ్ తొలి సభ నిర్వహణకు మైలవరపు గోపాలకృష్ణతో పాటు ఆయన కుమారుడు కూడా విశేషంగా పనిచేశారు.1975 నుంచి 85 వరకు మైలవరపు కుటుంబం తాడేపల్లిగూడెం రాజకీయాల్లో కీలకపాత్ర పోషించింది. విదేశీ పర్యటనలో ఉన్న గోపాలకృష్ణ మంగళవారం ఉదయం తాడేపల్లిగూడెం చేరుకున్నారు.

# పోలవరం జిల్లా జెడ్పీ చైర్మన్ టికెట్ జనసేనకు కేటాయించాలి..

## కూటమిలో జనసేనకు తగిన ప్రాధాన్యత కల్పించాలి.



**రంపచోడవరం,అక్టోబర్ 13(మీ వార్త ప్రతినిధి):**పోలవరం జిల్లా పరిధిలో జిల్లా పరిషత్ (జెడ్పీ) చైర్మన్ పదవికి సంబంధించిన టికెట్‌ను జనసేన పార్టీకి కేటాయించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారు. కూటమిలో జనసేన పార్టీకి తగిన ప్రాధాన్యత కల్పించి,జెడ్పీ చైర్మన్ అభ్యర్థి ఎంపికలో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ రంపచోడవరం నియోజకవర్గ స్థానిక ఎన్నికల కో-ఆర్డినేటింగ్ కమిటీ సభ్యురాలు పూసర్ల ధన్య హవీల రాట్లాడుతూ.పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తల సేవలను గుర్తించి కూటమి నాయకత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. పోలవరం జిల్లా జేడ్పీ చైర్మన్ టికెట్‌ను జనసేన పార్టీకి కేటాయించడం ద్వారా పార్టీ శ్రేణులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.కూటమి నాయకత్వం జనసేన పార్టీ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, పోలవరం జిల్లా జేడ్పీ చైర్మన్ అభ్యర్థిత్వంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి.. 15 పంచాయతీల్లో పార్టీ బలోపేతమే లక్ష్యం



**కుకునూరు అక్టోబర్ 13 (మి వార్తా ప్రతినిధి)** : కుకునూరు మండలంలో ఈరోజు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నిర్వహించిన సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. చర్చ్ హాస్టల్ వద్ద జరిగిన ఈ సమావేశంలో రానున్న స్థానిక ఎన్నికల సన్నద్ధత, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ బలోపేతం, కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డుల పంపిణీ వంటి అంశాలపై నాయకులు చర్చించారు.నిత్యావసర ధరలు, యూరియా కొరతపై మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆందోళన ఈ సందర్భంగా పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, కుకునూరు మండలంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సామాన్య ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు.రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పింఛన్ల కార్యక్రమాన్ని చేపడుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో కుకునూరు మండలంలోని 15 పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా: నియోజకవర్గ అబ్జర్వర్ శివరామరాజు నియోజకవర్గ అబ్జర్వర్ శివరామరాజు మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎవరికైనా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో సమష్టి కృషితో ప్రజల మద్దతు పొందేందుకు కృషి చేయాలని, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విజయాన్ని కానుకగా అందించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం: మండల కన్వీనర్ తాండ్ర రాజేష్
వైఎస్సార్‌సీపీ కుకునూరు మండల కన్వీనర్ తాండ్ర రాజేష్ మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ అనేక హామీలు ఇస్తోందని, అయితే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని విమర్శించారు.యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పోలవరం నిర్వాసితుల ప్యాకేజీ విషయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రోడ్ల అభివృద్ధికి నిధులు తీసుకొస్తామని చెబుతున్నప్పటికీ, వాటి అమలుపై ప్రజలకు స్పష్టత అవసరమని అన్నారు. నిత్యావసర ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జగన్ 2.0లో బాలరాజు (మాజీ ఎమ్మెల్యే) 4.0 చూపిస్తాం: మల్లెల చంటినాయుడు
పోలవరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మల్లెల చంటినాయుడు గారు మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. గతంలో అనేక ఇబ్బందులు, అవమానాలు ఎదురైనా కార్యకర్తలు పార్టీ కోసం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు.

ప్రతి కార్యకర్తకు గుర్తింపు కార్డు అందించాలి: షణ్ముఖ సాయి నియోజకవర్గ బూత్ కన్వీనర్ షణ్ముఖ సాయి మాట్లాడుతూ.. పార్టీ అందిస్తున్న ఐడీ కార్డులు కార్యకర్తలకు గుర్తింపునిస్తాయని తెలిపారు. అర్హులైన ప్రతి కార్యకర్త ఐడీ కార్డు పొందేలా నాయకులు కృషి చేయాలని కోరారు. ఐడీ కార్డులకు సంబంధించి పార్టీ ప్రకటించిన ప్రయోజనాలు, బీమా సదుపాయాల వివరాలను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఐక్యంగా ముందుకు.. స్థానిక ఎన్నికలే లక్ష్యం!
కుకునూరు మండలంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటం, రానున్న స్థానిక ఎన్నికలకు పటిష్టంగా సిద్ధం కావడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా పదవి ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ లకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది
ఈ కార్యక్రమం లో జడ్పిటీసీ కుంజా నాగేశ్వరావు ,నవీన్ వర్మ యూత్ విభాగం అధ్యక్షులు , ఉప అధ్యక్షులు రాయి సత్య నారాయణ , మాజీ మండల కన్వీనర్ నరసింహ రాజు , మరియు సినియర్ నాయకులు రావు వినోద్ ,గంజి వెంకట్ రావు గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు కృష్ణం రాజు ,గాడిద రాంబాబు , గాడిద రామచందర్ రావు ,వసంత్ నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్,ఎంపీటీసీ లు, పంచాయతీ కన్వీనర్ లు,రాయి మధు , గంజి శ్రీను గారు,గుమ్మల సత్యనారాయణ , అమరావరపు శ్రీను ,గుడపాటి ప్రభాకర్ బిక్క సాని ఉమేష్ , పొలాగని వెంకట్ రావు , ఎల్లంకి లక్ష్మణ్ రావు , గంగుల రమణారెడ్డి ,అమరావరపు బాబు , చిరంజీవి రెడ్డి ,ఎనసలీం ,పగిలా అల్లేష్ గ కడారి శ్రీహరి ,అనుబంధ విభాగం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు,వైస్సార్సీపీ సోషల్ మీడియా కన్వీనర్ లు,వార్డ్ మెంబెర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు

# అనంతగిరిలో ఘనంగా వైసీపీ జెండా ఆవిష్కరణ.







## నాయకులు,కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ.

**అనంతగిరి,అక్టోబర్ 13 ( మీ వార్త )**
అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో కోనాపురం, బొర్రా,డాకాపురం,ఎగువశోభ,అనంతగిరి మండల కేంద్రం లో అనంతగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ,నేతృత్వంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా వై ఎస్ ఆర్ పార్టీ జెండా ఆవిష్కరణ ర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల నాయకులకు,వైఎస్సార్సీపీ క్రియాశీలక కార్యకర్తలకు అధికారిక వై ఎస్ ఆర్ ఐడెంటిటీ (ఐడీ) కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరుకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం,రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు చాణక్య,ఈ సందర్భంగా మాట్లాడుతూ..పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇవ్వడమే లక్ష్యంగా ఈ ఐడీ కార్డులను అందజేస్తున్నామని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ/పార్టీ సంక్షేమ ఫలాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని నాయకులు పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో జడ్పిటిసి,ఎంపిటిసిలు,సర్పంచులు అభ్యర్థులకు పార్టీ కార్యకర్తలు ఎంపిక చేసినటువంటి వ్యక్తులకు పార్టీ టికెట్లు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మితుల,శెట్టి నీలవేణి,వైస్ ఎంపీపీ దూరు జయవర్ధిని,మాజీ జెడ్పిటిసి దూరు గంగన్న దొర, అనంతగిరి మండల పరిశీలకులు సేంబి సన్యాసిరావు,ఫోరం అధ్యక్షులు పాంగి అప్పారావు, మండల ప్రధాన కార్యదర్శి గుజ్జెల మధుసూదన్, మండల ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, సర్పంచులు,ఎంపీటీసీలు వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు,కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళల భద్రత, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

## కన్నాయిగూడెంలో ఆపరేషన్ త్రిశూల్‌పై అవగాహన కార్యక్రమం




ఎటపాక, అక్టోబర్ 13, మీ వార్త ప్రతినిధి: మహిళల భద్రత, గంజాయి అక్రమ రవాణా నివారణ, రహదారి ప్రమాదాల నియంత్రణ, బాల్యవివాహాల నిర్మూలనతో పాటు ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని చింతూరు ఎస్‌డీపీఓ ఉదయ పావని సూచించారు. ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా మంగళవారం ఎటపాక మండలం కన్నాయిగూడెం గ్రామాన్ని సందర్శించి ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి దూరంగా ఉండాలని, గ్రామాల్లో ఇలాంటి కార్యకలాపాలు గుర్తిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో గొడవలు, ఘర్షణలకు తావివ్వకుండా సంయమనం పాటించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు చట్టాలపై అవగాహన పెంపొందించుకుని, అసాంఘిక కార్యకలాపాల నివారణకు సహకరించాలని ఎస్‌డీపీఓ పావని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఎటపాక ఎస్‌ఐ జి.అప్పలరాజు వెల్లడించారు.

# ఢిల్లీలో కాంగ్రెస్ నేతలపై లాఠీఛార్జిను ఖండించిన పన్యాల జైపాల్ రెడ్డి

**ఎల్బీనగర్ :** ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డికి గాయాలు కావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై లాఠీఛార్జి చేయడం ఆందోళనకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పన్యాల జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రాజకీయాల కన్నా ప్రజా సంతృప్తి కీలకం

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ తెరపై ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వేస్తున్న ఎత్తులు, పైఎత్తులు ప్రత్యర్థులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. రాజకీయ వ్యూహాల్లోనూ, మైండ్ గేమ్‌లోనూ తనదైన దూకుడు ప్రదర్శిస్తున్న రేవంత్.. పాలన విషయానికి వచ్చేసరికి మాత్రం

# కోడా కోటేశ్వరరావును ఘనంగా సత్కరించిన కొర్లయ్య పేట వైసిపి నాయకులు



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 13 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాల్మన్ పేట పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ కోడా కోటేశ్వరరావును ఆ పార్టీ అధిష్టానం పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పాల్మన్ పేట పంచాయతీ, కొర్లయ్య పేట గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కోడా కోటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. శాలువాలు, పూలదండలు మెడలో వేసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట నియోజకవర్గం క్రిష్టియన్, మైనారిటీ విభాగం అధ్యక్షులు బొడ్డు హరిబాబు, పార్టీ మండల ప్రచార కమిటీ అధ్యక్షులు మైలపల్లి శివాజీ, మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శి సూరాడ గోపి, మండల సోషల్ మీడియా కార్యదర్శి కోడా గాలిబాబు, పాల్మన్ పేట పంచాయతీ రైతు విభాగం కార్యదర్శి మోసా శ్రీను, పంచాయతీ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మైలపల్లి చిన్న కాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా శ్రీ వర మహాలక్ష్మీ అమ్మ వారు

**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 13 :**



దసరా నవరాత్రులలో భాగంగా చిట్టూరి మెట్రోలో వేంచేసియున్న వైకుంఠ నారాయణ సహిత శ్రీ వర మహాలక్ష్మీ అమ్మవారు అన్నమును ప్రసాదించే మాతృమూర్తి శ్రీ అన్నపూర్ణ దేవి అమ్మవారి అలంకరణలో మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. నిత్యాన్నదానేశ్వరి అలంకరణలో అమ్మవారికి వేద పండితులు మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అభిషేకాలు,అర్చనలు, కుంకుమపూజలు నిర్వహించారు. నవరాత్రులు అన్నిరోజులు కూడా ఈ అలంకరణలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలియచేసారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు

## జగన్నాథపురం కొత్త కాలనీలో రోడ్ల నిర్మాణ పనులు ముమ్మరం





**తాడేపల్లిగూడెం అక్టోబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురం గ్రామంలోని కొత్త కాలనీలో రోడ్ల నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో, మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ ప్రోత్సాహంతో ఈ అభివృద్ధి పనులు ముందుకు సాగుతుండడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధికి సహకరిస్తూ ప్రజల అవసరాలను గుర్తించి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు జగన్నాథపురం గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జడ్పీటీసీ చైర్మన్ రేసులో జాలెం శ్రీనివాసరాజా



**మామిడికుదురు అక్టోబర్ 13** జనసేన పార్టీ కొణిదెల పవన్ కళ్యాణ్ స్థాపించినప్పుడు మామిడికుదురు మండలం ఎస్సీ సామాజిక వర్గము నుండి మొదటిగా జెండా పట్టుకున్న వ్యక్తి విద్యావంతుడు ప్రముఖ న్యాయవాది జాలం శ్రీనివాస రాజా. సామాన్య కార్యకర్తగా తన ప్రస్తావన మొదలుపెట్టి మండల అధ్యక్షునిగా, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ నెంబర్ గా పనిచేస్తూ ,జనసేన పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు.మండలంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలు తన సమస్యలుగా భావిస్తూ పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. మండలంలో ఎవరితో వివాదాలు లేకుండా సామ్యుడుగా ,అందరూ వాడుగా కలిసిమెలిసి ఉండటం తన గొప్పతనం. నిరంతరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కి అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జడ్పిటిసి చైర్మన్ గా జనసేనకి కేటాయిస్తే జాలం శ్రీనివాస రాజాకి ఇవ్వాలని జనసేన పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు కోరుకుంటున్నారు. జనసేన పార్టీ అధిష్టానం శ్రీనివాస రాజా సేవల గుర్తించి జడ్పిటిసి చైర్మన్ ఇవ్వాలని ప్రజలు ఆకాంక్ష..

# సన్న బియ్యం ఎగుమతికి తెలంగాణ ప్రణాళికలు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పండుతున్న మేలురకం సన్న బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఆసియా, ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల్లోనికొనుగోలుదారులతో దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన 'అంతర్జాతీయ ప్రపంచ వరి సదస్సు (ఐడబ్ల్యూఆర్‌సీ) 2026'లో ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం తన లక్ష్యాలను స్పష్టం చేసింది.ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, తెలంగాణ బియ్యాన్ని నేరుగా కొనుగోలు చేసేందుకుముందుకు రావాలని అంతర్జాతీయ రిటైలర్లు, ఫుడ్ కంపెనీలు, ఎగుమతిదారులను ఆహ్వానించారు. కేవలం దేశీయంగా మిగులు నిల్వలను నిర్వహించడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో అధికవిలువను సృష్టించడంపై దృష్టి సారించామని ఆయన వివరించారు. దేశీయ ఆహార భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.గత

# ప్రపంచకప్ జట్టులో కోహ్లీ, రోహిత్.. బీసీసీఐ రెండు కండిషన్లు

- ఆటగాళ్ల ఎంపికలో వయసు కంటే ఫిట్‌నెస్, ప్రదర్శనే ముఖ్యమన్న బీసీసీఐ అధ్యక్షుడు
- తుది నిర్ణయం సెలెక్టర్లు, కోచ్‌లదేనని స్పష్టీకరణ
- గిల్‌కు సీనియర్ల అనుభవం ఉపయోగపడుతుందన్న మన్హాస్
- బౌలింగ్ బాధ్యతల్లో బుమ్రా కీలకంగా మారగలడని వ్యాఖ్య
- ప్రపంచకప్ విజయానికి బౌలింగ్, ఫీల్డింగ్ కీలకమని కైఫ్ స్పష్టీకరణ



2027 వన్డే ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారా? వయసు మీద పడుతున్న నేపథ్యంలో ఈ ఇద్దరు సీనియర్ల ఎంపికపై కొంతకాలంగా చర్చ సాగుతోంది. అయితే, వయసు ఒక్కటే ఆటగాడి ఎంపికకు ప్రాతిపదిక కాకూడదని బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ స్పష్టం చేశారు. ఫిట్‌నెస్, ప్రదర్శనే కీలకమని పేర్కొన్నారు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే.

### ఫిట్‌నెస్, ప్రదర్శనకే ప్రాధాన్యం

ప్రపంచకప్ జట్టు ఎంపికపై బీసీసీఐ నేరుగా వ్యాఖ్యానించలేదని మన్హాస్ తెలిపారు. తుది నిర్ణయం సెలెక్టర్లు, కోచ్‌లదేనని చెప్పారు. అయితే, తన అభిప్రాయం ప్రకారం ఆటగాడి ఫిట్‌నెస్, మైదానంలో ప్రదర్శనే ఎంపికకు ప్రామాణికాలని స్పష్టం చేశారు. జట్టు కోసం ఆడుతూ విజయాలు అందించే సత్తా ఉంటే వయసును అడ్డంకిగా చూడకూడదని అభిప్రాయపడ్డారు.

### గిల్‌కు సీనియర్ల అండ

వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు కోహ్లీ, రోహిత్, హార్దిక్ పాండ్యా వంటి అనుభవజ్ఞుల సహకారం ఎంతో ఉపయోగపడుతుందని మన్హాస్ అన్నారు. జస్‌ప్రీత్ బుమ్రా

వంటి ఆటగాళ్లు బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించగలరని పేర్కొన్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ బాధ్యతలను సమర్థంగా పంచుకోవడం జట్టుకు మేలు చేస్తుందని చెప్పారు. ఒత్తిడిలో కీలక సందర్భాల్లో సత్తా చాటిన ఆటగాళ్లు జట్టులో ఉండటం మంచి కలయిక అని అభిప్రాయపడ్డారు.

### బౌలింగ్, ఫీల్డింగే కీలకం: కైఫ్

మాజీ భారత బ్యాటర్ మహమ్మద్ కైఫ్ సైతం ప్రపంచకప్‌పై తన అభిప్రాయాలను వెల్లడించారు. దక్షిణాఫ్రికాలో పిచ్‌లు గతంతో పోలిస్తే బ్యాటింగ్‌కు అనుకూలంగా మారాయని చెప్పారు. ఈ నేపథ్యంలో బౌలింగ్ విభాగం నాణ్యతే విజయాన్ని నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచకప్ గెలవాలంటే బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలను పటిష్ఠం చేసుకోవాలని సూచించారు. కోహ్లీ, రోహిత్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

# ఆస్ట్రేలియా చేతిలో సౌతాఫ్రికా ఓటమి.. WTC ఫైనల్ రేసులో భారత్‌కు కలిసొచ్చే అంశాలివే!

దక్షిణాఫ్రికా పర్యటనను ఆస్ట్రేలియా జట్టు అద్భుత విజయంతో ప్రారంభించింది. డర్బన్ వేదికగా కింగ్స్‌మీడ్ మైదానంలో (2026 అక్టోబర్ 13, మంగళవారం) ముగిసిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. మాట్ రెన్‌షా సెంచరీతో పాటు హాఫ్ సెంచరీతో అదరగొట్టగా.. స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ ఏకంగా 6 వికెట్ల హాల్‌తో చెలరేగి సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు. ఈ విజయంతో ఆస్ట్రేలియా ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (WTC 2025-27) పట్టికలో తన అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది.







### ఆస్ట్రేలియా విజయం భారత్‌కు కలిసొచ్చేనా?:

డర్బన్ టెస్టులో సౌతాఫ్రికా ఓటమితో టీమిండియా శిబిరంలో కొంత ఊరట లభించింది. ప్రొటీస్ జట్టు ఓడిపోవడంతో వారి విజయాల శాతం (PCT) దెబ్బతిని 60 శాతానికి పడిపోయింది. సొంతగడ్డపై ప్రొటీస్ తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఎదురైన పరాజయంతో భారత్ కష్టాల్లో పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఔజ ఫైనల్ రేసులో నిలవాలంటే టీమిండియాకు ప్రతీ మ్యాచ్ ఎంతో కీలకం కానుంది. చిన్న పొరపాటు జరిగినా ఫైనల్ వెళ్లే అవకాశాలు గల్లంతయ్యే ప్రమాదం ఉంది.

భారత్ ఆడే నెక్స్ట్ మ్యాచ్‌లు:

ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో టీమిండియా ఇంకా 7 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.

**న్యూజిలాండ్‌తో వారి గడ్డపై 2 టెస్టులు**

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో స్వదేశంలో 5 టెస్టులు

కొలంబోలో మ్యాచ్‌ను డ్రా చేసుకున్న శుభ్?మన్ గిల్ నేతృత్వంలోని భారత్.. ఇకపై జరిగే ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధించడంపై దృష్టి పెట్టాలి.. ఒకవేళ ఇండియా తన తదుపరి సిరీస్‌లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలపై విజయాలు సాధిస్తే.. డైరెక్టుగా టాప్-2లోకి దూసుకెళ్లే అవకాశం ఉంది.

ఆస్ట్రేలియా: ప్యాట్ కమ్మిన్స్ సేన 11 మ్యాచ్‌లలో 108 పాయింట్లతో, 81.82 శాతంతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

న్యూజిలాండ్: 72.22 శాతంతో రెండో స్థానంలో ఉంది.

భారత్: ప్రస్తుతం 51.52 శాతంతో ఐదో స్థానంలో ఉంది.

సౌతాఫ్రికా తాజా ఓటమితో 60 శాతానికి పడిపోయింది. సౌతాఫ్రికాకు ఆస్ట్రేలియాతో మరో 2 టెస్టులు, అలాగే బంగ్లాదేశ్, ఇంగ్లండ్‌లతో సిరీస్‌లు మిగిలి ఉన్నాయి. బంగ్లాదేశ్ కూడా రేసులో ఉండటంతో డబ్ల్యూటీసీ ఫైనల్ పోరు రసవత్తరంగా మారింది.

# ఉప్పల్‌లో ఇక ఫ్లాట్ పిచ్ కాదు: విండీస్‌ను ఢీ కొట్టేందుకు బిగ్ ప్లాన్: తిలక్ వర్మ కామెంట్స్ వైరల్

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ఉప్పల్) వేదికగా వెస్టిండీస్‌తో రేపు (అక్టోబర్ 14, 2026, బుధవారం) జరగనున్న నాలుగో టీ20 మ్యాచ్‌కు ముందు టీమిండియా స్టార్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్, లోకల్ బాయ్ తిలక్ వర్మ (ుఇశ్రీఖని ఋతీమ్హ) విలేకరుల సమావేశంలో మాట్లాడాడు. సొంతగడ్డపై మ్యాచ్ ఆడటం, పిచ్ పరిస్థితులు, తన బ్యాటింగ్ స్థానం, మూడో టీ20లో జరిగిన విచిత్రమైన రనౌట్ ఘటనపై తిలక్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు.





### పిచ్ ఎలా స్పందిస్తుందో చూడాలి:

ఉప్పల్ గ్రౌండ్‌లో సాధారణంగా ఫ్లాట్ వికెట్ ఉంటుందని, అయితే ఈసారి పిచ్ స్వభావాన్ని మార్చారని ప్రచారం జరుగుతోందని తిలక్ వర్మ తెలిపాడు. కానీ ఈసారి పిచ్‌లో మార్పులు చేశామని చెబుతున్నారు. రేపటి మ్యాచ్‌లో పిచ్ ఎలా ప్రవర్తిస్తుందో చూడాల్సి ఉంది. ప్రస్తుతం మేం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఎంతో అగ్రెసివ్‌గా ఆడుతున్నాం.. నాకు, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డిలకు హైదరాబాద్ ఉప్పల్ మైదానంలో ఎన్నో (ఐపీఎల్ సన్‌రైజర్స్ అనుభవం) మ్యాచుల ఆడాం.. ఇది ఖచ్చితంగా మా టీమ్‌కు చాలా ప్లస్ అవుతుందని స్పష్టం చేశాడు.

### ఆ స్థానంలో బ్యాటింగ్ చేయాలని ఉంది:

తన బ్యాటింగ్ పొజిషన్ గురించి తిలక్ వర్మ మరోసారి క్లారిటీ ఇచ్చాడు. నాకు వ్యక్తిగతంగా నెంబర్ 3 పొజిషన్‌లో బ్యాటింగ్ చేయడం చాలా ఇష్టం.. కానీ ప్రస్తుతం జట్టుకు మిడిల్ ఆర్డర్‌లో నా అవసరం ఉంది. అందుకే టీమ్ మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వస్తున్నాను అని తెలిపాడు.

### మూడో టీ20లో దురదృష్టకర రనౌట్:

ఇండోర్‌లో జరిగిన మూడో టీ20లో తాను రనౌట్ అయిన తీరుపై తిలక్ వర్మ స్పందిస్తూ.. గత మ్యాచ్‌లో నేను అలా రనౌట్ అవ్వడం నిజంగా దురదృష్టకరం. నేను కొట్టిన షాట్ బౌండరీకి వెళ్లిపోయిందని అనుకున్నాను.. మైదానంలో ఉన్న హోర్డింగ్ ఫ్లాష్ కావడం వల్ల బాల్ ఫోర్ వెళ్ళిందేమో అని పొరబడ్డాను అని విచారం వ్యక్తం చేశాడు. ఈ అనుభవం నుంచి ఒక పాఠం నేర్చుకున్నాను. ఇక నుంచి ఆన్-ఫీల్డ్ అంపైర్ అధికారికంగా ఫోర్ (ఖీశీబతీ) సిగ్నల్ ఇచ్చే వరకు రన్ తీస్తూనే ఉంటాను అని నవ్వుతూ చెప్పుకొచ్చాడు.

### వెస్టిండీస్‌తో పోరుపై పర్ఫెక్ట్ ప్లానింగ్:

ప్రత్యర్థి వెస్టిండీస్ జట్టు ప్రమాదకరమైనదని తిలక్ వర్మ వ్యాఖ్యానించాడు. టీ20 క్రికెట్‌లో విండీస్ చాలా బలమైన జట్టు.. వారి టీమ్‌లో చివరి ప్లేయర్ వరకు హార్డ్ హిట్టింగ్ చేయగల సామర్థ్యం ఉంది.. కాబట్టి కరేబియన్ జట్టుని తక్కువ అంచనా వేయకుండా పర్ఫెక్ట్ ప్లాన్‌తో మైదానంలోకి

# తెలుగు ఇండస్ట్రీ లో ఈ జనరేషన్ 'టార్చ్ బేరర్లు వీళ్లే?



కొత్త పోర్ట్రెయిట్‌లో రితికా నాయక్ సింపుల్ స్టైల్ అందరి మనసులను గెలుచుకుంటోంది



తెలుగు సినిమా ఇండస్ట్రీ కొత్త పుంతలు తొక్కుతూ ముందుకు సాగుతుంది. సినిమాలను తీయడం ఒక ఆర్ట్. అనుకున్నది అనుకున్నట్టుగా విజువలైజ్ చేసి విజయం సాధించిన దర్శకుడికి దక్కే గౌరవం ప్రత్యేకమైనది. ట్రెండ్ సెట్ చేసిన దర్శకుడిని అనుకరిస్తూ కొంతమంది డైరెక్టర్స్ అదే బాటలో నడుస్తుంటారు. ఒక రంగంలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ, ఫ్రెష్ థాట్ ని ముందుకు తీసుకెళ్లే వాళ్ళని 'టార్చ్ బేరర్' అంటారు...'అరవింద సమేత' మూవీలో చెప్పినట్టుగా ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి బతుకు తాలుకు ఆలోచనలు మారుతుంటాయి. అలాగే సినిమా ఇండస్ట్రీలో కొన్ని సంవత్సరాలకు ఒకసారి సినిమాలు తీసే దర్శకుల ఆలోచన శైలి మారుతుంది. అలాగే సినిమాలు చూసే ప్రేక్షకుడి దృష్టి మారుతుంది. డిఫరెంట్ సబ్జెక్టులతో వచ్చే మూవీస్ ని ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. ప్రస్తుతం ఈ జనరేషన్ లో తెలుగు సినిమా ఇండస్ట్రీని ముందుకు తీసుకెళ్లే దర్శకులలో ముగ్గురుని 'టార్చ్ బేరర్లు' గా చెప్పుకోవచ్చు వాళ్ళెవరంటే.

### రాజమౌళి

వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ ఎమోషనల్ సన్నివేశాలను ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేలా తెరక్కించడం లో రాజమౌళి సిద్ధహస్తుడు. విఎఫ్ఎక్స్ కి ప్రాధాన్యమున్న సినిమాలను తీయడం మనవల్ల కాదని భ్రమ పడిన వాళ్లందరికీ షాకిస్తూ హాలీవుడ్ ఇండస్ట్రీని మెప్పించేలా సినిమాలను తీసి సక్సెస్ లను సాధించాడు. సినిమా సినిమాకు తన పరిధిని విస్తరించుకుంటూ ప్రస్తుతం పాన్ వరల్డ్ స్థాయికి చేరుకున్నాడు. ఒకప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని పక్క ఇండస్ట్రీ వాళ్లే పట్టించుకునే వారు కాదు. అలాంటిది ఇప్పుడు ప్రపంచ స్థాయి దర్శకులు సైతం మన గురించి మాట్లాడుకుంటున్నారు అంటే అది రాజమౌళి వల్లే సాధ్యమైంది...

### సుకుమార్

మూస ధోరణిలో వెళ్తున్న సినిమాలకు స్వస్తి చెప్పి డిఫరెంట్ కథలను ట్రై చేసి, ప్రేక్షకుడి దృష్టి మార్చేసిన దర్శకుడు సుకుమార్...ఆడియన్స్ అభిరుచి కి అనుగుణంగా సినిమాలను చేస్తూ, కథల విషయంలో చాలా కేర్ తీసుకొని, స్క్రీన్ ప్లే ని అత్యుత్తమంగా ప్రజెంట్ చేశాడు. సుకుమార్ చేసిన ప్రయోగాలు కొన్ని విఫలమై ఉండొచ్చు. కానీ సినిమాను మాత్రం కొత్తగా ప్రజెంట్ చేయడంలో ఆయన ఎప్పుడు ఫెయిల్ అవ్వలేదు...

### సందీప్ రెడ్డి వంగ

'అర్జున్ రెడ్డి' సినిమాతో ప్రేక్షకుడి ఆలోచన ధోరణిని మార్చేసిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా... బోల్డ్ కంటెంట్ తో సినిమాని చేసి నెక్స్ట్ లెవెల్ సక్సెస్ ను సాధించవచ్చని ప్రూవ్ చేశాడు... సినిమా మ్యూజిక్, నేపథ్య సంగీతం, సౌండ్ ఎఫెక్ట్స్ ను కొత్తగా ప్రజెంట్ చేసిన దర్శకుడు సందీప్... అర్జున్ రెడ్డి, అనిమల్ రెండు సినిమాలతో ప్రేక్షకుల దృష్టి కోణాన్ని మార్చేశాడు. హీరో అంటే రాముడు మంచి బాలుడు గా ఉండాలని అలా ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మే వాళ్ల నమ్మకాన్ని పటాపంచలు చేశాడు. హీరో అంటే సాధారణ మనిషి మాత్రమే. ఆయనలో పాజిటివ్ లతో పాటు నెగెటివిటీస్ కూడా ఉంటాయని చూపించాడు. అందుకే సందీప్ సైతం టార్చ్ బేరర్ గా నిలిచాడు...

ఈ ముగ్గురు దర్శకులు హిట్ సినిమాలను ఇస్తూనే తర్వాతి తరంలో వచ్చే మేకర్స్ కి ధైర్యాన్ని ఇచ్చారు. అందుకే వీళ్లు నిజమైన 'టార్చ్ బేరర్లు' అయ్యారు...



సింపుల్ బ్లాక్ బ్రాలెట్ లుక్‌లో సోనం బజ్వా మెరుపులు